## సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలి



3లో

PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd


## పేకాట స్థావరంపై పోలీసుల దాడి



3లో

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 248 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- బుధవారం 02 సెప్టెంబర్ 2026





## యథావిధిగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్

### సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధించిన హైకోర్టు

**హైదరాబాద్,సెప్టెంబర్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో ఊరట లభించింది. పథకాల అమలుపై సింగిల్ బెంచ్ ఇచ్చిన స్టేను సీజే ధర్మాసనం రద్దు చేసింది. పథకాలపై స్టే విధించడాన్ని సవాల్‌చేస్తూ ప్రభుత్వం దాఖలుచేసిన అప్పీలుపై హైకోర్టు మంగళవారం విచారణ చేపట్టింది. ఈ పథకాల నిమిత్తం ప్రభుత్వం 2014 నుంచి జారీ చేసిన 8 జీవోలను సవాల్‌చేస్తూ న్యాయవాది విజయ్‌గోపాల్ వ్యక్తిగత హోదాలో దాఖలు

మిగతా2లో...

## కొండా వ్యవహారంపై పంచాయితీ

- కేసీ వేణుగోపాల్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ
- దాదాపు గంట పాటు జరిగిన సమావేశం
- మంత్రుల పనితీరు, పార్టీ అంతర్గత అంశాలపై రిపోర్ట్



2లో

## స్వదేశీ నినాదంతో ముందుకు సాగండి

- బంగారాన్ని అనవసరంగా కొనకండి
- డెస్టినేషన్ పేరుతో విదేశాల్లో పెళ్లిళ్లకు దూరం కండి
- దేశప్రజల సమిష్టి కృషితోనే జిడిపి వృద్ధిరేటు
- దేశ జీడీపీ 7.8 శాతం మేర వృద్ధి సాధించడం గర్వకారణం
- ఇన్‌స్టా వేదికగా ప్రధాని మోడీ దేశ ప్రజలకు అభినందనలు




**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత్ సాధించిన వృద్ధి రేటు దేశ సమష్టి శక్తికి నిదర్శనమని భారత ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. నిరాశావాదులు మాత్రం తమ అసత్యాలను వ్యాప్తి చేస్తూనే ఉన్నారని విమర్శించారు. యుద్ధాలు, సరఫరా వ్యవస్థల్లో అడ్డంకుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా గడ్డు పరిస్థితులు నెలకొన్నప్పటికీ భారత్ మెరుగైన వృద్ధి రేటు సాధించిందని చెప్పారు. ఈ ఏడాది ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో భారత దేశ జీడీపీ ఏకంగా 7.8 శాతం మేర వృద్ధి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రధాని మోదీ దేశ ప్రజలకు అభినందనలు చెప్పారు. 7.8 శాతం వృద్ధి రేటు నమోదవడంతో దేశవ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతోందని అన్నారు. దేశ ప్రజల పట్టుదల, శక్తిసామర్థ్యాలు గొప్పవని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా గడ్డు పరిస్థితులు నెలకొన్నా భారత్ వృద్ధి పథంలో

మిగతా2లో...

## భారత్‌కు మరిన్ని ఎస్-400 ట్రయంఫ్ క్షిపణి వ్యవస్థ

- రష్యాతో డీల్ కుదుర్చుకోనున్న భారత్



**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** 'ఆపరేషన్ సిందూర్'లో సమర్థవంతంగా పనిచేసిన రష్యన్ ఎస్-400 ట్రయంఫ్ క్షిపణి వ్యవస్థలకు భారత్ మరోసారి కొనుగోలు చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. వీటి అవసరాలు పెంచుకోవాలని భారత రక్షణశాఖ నిర్ణయించి నట్లు సమాచారం. భారత వైమానిక దళం కోసం మరో ఐదు ఎస్-400 వ్యవస్థలను కొనుగోలు చేసేందుకు జారీచేసిన టెండర్‌కు రష్యా స్పందించినట్లు సమాచారం. ఈ మేరకు 5 కొత్త వ్యవస్థలను భారత్‌కు విక్రయించేందుకు రష్యా అంగీకరించి నట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. భారత సైనిక వ్యవస్థలో 'సుదర్శన్'గా పిలుస్తున్న ఎస్-400..

మిగతా2లో...

## హైడ్రా రంగనాథ్‌కు హైకోర్టులో ఊరట


- సింగిల్ జడ్జ్ ఉత్తర్వులను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు



2లో

## కొత్తగూడెం విమానాశ్రయ ప్రతిపాదనపై సానుకూలత

- 7న కేంద్ర సాంకేతిక బృందం పర్యటన
- నాలుగు నుంచి ఐదు ప్రత్యామ్నాయ స్థలాల పరిశీలన
- సాంకేతిక నివేదిక అనంతరం తదుపరి చర్యలు
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు రామ్మోహన్ నాయుడి హామీ



2లో

## ప్రశాంతంగా గణేశ్ ఉత్సవాలు

### అధికారులు, గణేశ్ ఉత్సవ సమితితో మంత్రి సమీక్ష



**హైదరాబాద్,సెప్టెంబర్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** సెప్టెంబర్ 14 నుంచి జరిగే గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా, ఉత్సాహపూరిత వాతావరణంలో జరుపుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో సన్నాహక సమావేశం జరిగింది. ఉన్నతాధికారులు, భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితితో సమావేశం జరిగిందని

మిగతా2లో...

## ఎంపీ ల్యాడ్స్ నిధులపై దుష్ప్రచారం తగదు

- ఎంపీలపై అభాండాలు వేయడం సరికాదు
- ఎంపవర్డ్ ఇండియన్ సంస్థ నివేదికపై బండి




**కరీంనగర్,సెప్టెంబర్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎంపీ ల్యాడ్స్ నిధుల వినియోగంపై దుష్ప్రచారాలు తగవని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఎంపవర్డ్ ఇండియన్ సంస్థ విడుదల చేసిన నివేదికపై బండి స్పందించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా కేటాయిస్తున్న ఎంపీ ల్యాడ్స్ నిధులను వినియోగించు కోవడంలో పార్లమెంట్ సభ్యులు పూర్తిగా వెనుకబడ్డారన్న ఆ సంస్థ నివేదిక సత్యదూరమని బండి సంజయ్

మిగతా2లో...

## మత్స్యకారుల కుటుంబాలకు పింఛను పంపిణీ

### మత్స్యకారులతో చంద్రబాబు మాటామంతీ



**నర్సాపురం,సెప్టెంబర్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం నియోజకవర్గం మొగల్తూరులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం పర్యటించారు. పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా మత్స్యకారుల కుటుంబాలకు పింఛను పంపిణీ చేశారు. వేటకు వెళ్లే ఫెర్రీ పాయింట్‌కు ముఖ్యమంత్రి మొదట చేరుకున్నారు. పడవల వద్ద కూర్చున్న పలుగురు మత్స్యకారులతో ముచ్చటించారు. తిరుమని స్వామి

మిగతా2లో...

# కొండా వ్యవహారంపై పంచాయితీ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) కేసీ వేణుగోపాల్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. మంగళవారం నాడిక్కడ లోధి రోడ్ లోని కేసీ వేణుగోపాల్ నివాసానికి వెళ్లి ఆయనను కలిశారు. దాదాపు గంటసేపు పార్టీ, పాలనా అంశాలపై చర్చలు జరిపారు. మంత్రి వర్గ విస్తరణ, శాఖల మార్పు, మంత్రి కొండా సురేఖ, ప్రణాళిక సంఘం చైర్మెన్ జీ చిన్నారెడ్డిల తీరుపై క్రమశిక్షణ కమిటీ రిపోర్ట్ నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది. వెయ్యి రోజుల పాలనపై ఇరువురు నేతలు మాట్లాడుకున్నారు. మంత్రి కొండా సురేఖ వ్యవహారంపై ఏం చేయాలనే దానిపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డితో పాటు మరికొందరు నేతలు పార్టీ లైన్ దాటి మాట్లాడుతున్న తీరు, దానివల్ల ప్రభుత్వానికి జరుగుతున్న రాజకీయ నష్టం వంటి అంశాలపై చర్చించారు. ఇలాంటి విషయాలపై పార్టీ అధిష్టానం ఫోకస్ చేయాలనీ సీఎం కోరినట్టు తెలిసింది. రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ దీనిపై లోతైన విచారణ జరిపిన తర్వాతే... నివేదికను అధిష్టా నంకు అందజేసినట్లు వివరించారు. మంత్రుల పనితీరు, పార్టీ అంతర్గత అంశాలపై కేసీకి సీఎం రేవంత్ రెడ్డి రిపోర్ట్ అందజేశారు. ఆయా శాఖల వారీగా పనితీరు వివరాలు, మంత్రుల వ్యవహారం, పార్టీలో మంత్రి పదవులు ఆసిస్తున్న నేతల పేర్లను ప్రస్తా వించినట్లు తెలిసింది. వీటితో పాటు నామినేటెడ్ పోస్టుల భర్తీపైనా చర్చ జరిగింది. సుదీర్ఘ కాలంగా పార్టీ వెన్నంటే ఉన్న సీనియర్లు, యువ నేతలకు అవకాశం కల్పిం చాలని సూత్రప్రాయంగా నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ఇదే సందర్భంలో వెయ్యి రోజుల పాలన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న కార్య క్రమాలను తెలియజేశారు.

**నేడు కేసీతో మీనాక్షి నటరాజన్, మహేశ్ కుమార్ భేటి**

పార్టీ లైన్ దాటుతున్న నేతలకు చెక్ పెట్టేలా నేడు అధిష్టానం కీలక సమావేశం నిర్వహించనుంది. పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ నేతృత్వంలో ఏఐసీసీ హెడ్ ఆఫీసులో బుధవారం ఈ భేటి జరగనుంది. ఇందులో పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ లు హాజరుకానున్నారు. ఈ భేటిలో కీలకంగా మంత్రి కొండా సురేఖ, ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డిల అంశాలు ప్రధానంగా చర్చకు రానున్నట్లు ఏఐసీసీ వర్గాల ద్వారా తెలిసింది. అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన తీరుపై రాష్ట్ర వ్యాప్త సంబురాలు, క్షేత్రస్థా యిలో పార్టీని మరింత బలోపేతం వ్యవ హారాలపై చర్చించనున్నారు. పార్టీ చీఫ్ ఖర్గేతోనూ పీసీసీ చీఫ్ భేటి కానున్నారు.

# ఎంపీ ల్యాడ్స్ నిధులపై దుష్ప్రచారం తగదు

(మొదటి పేజీ తరువాయి)

కుమార్ తెలిపారు. ఎంపీ ల్యాడ్స్ కింద పంపిన ప్రతిపాదనలకు సంబంధించి పనుల పురోగతి వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా ఎంపీలపై అభాండాలు వేయడం సరికాదని పేర్కొన్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి ఎంపీ ల్యాడ్స్ కింద రూ.17.50 కోట్లు కేటాయించగా.. అందులో ఇప్పటికే రూ.16.47 కోట్లు వినియోగించామని ఆయన స్పష్టం చేశారు. అందుకు సంబంధించిన వివరాలను గణాంకాలతో సహా బండి సంజయ్ మీడియాకు వివరించారు. 'కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి గత మూడేళ్లలో కమ్యూనిటీ హాళ్లు, బోర్‌వెల్స్, హైమాస్ట్ లైట్లు, సీసీ రోడ్ల నిర్మాణాల కోసం స్థానిక ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు 627 ప్రతిపాదనలు కలెక్టర్‌కు పంపాం. ఇందులో కరీంనగర్ జిల్లా నుంచి 313, హన్మకొండ నుంచి 39, జగిత్యాల నుంచి 45, రాజన్న సిరిసిల్ల నుంచి 151, సిద్దిపేట నుంచి 79 పనులకు సంబంధించిన ప్రతిపాదనలున్నాయి. వీటిలో 82.29 శాతం పనులకు ఆయా జిల్లాల కలెక్టర్లు ఆమోదం తెలిపారు. మిగిలిన పనుల మంజూరు అంశం ప్రాసెస్‌లో ఉంది. మొత్తంగా కేంద్రం కేటాయించిన రూ.17.5 కోట్లలో 94.1 శాతం మేరకు అంటే రూ.16.47 కోట్ల నిధులకు సంబంధించిన పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయని కేంద్ర మంత్రి వివరించారు.

ఇందులో 16వ లోక్‌సభ సభ్యుడిగా కొనసాగిన బోయినపల్లి వినోద్ కుమార్ తన ఐదేళ్ల కాలంలో వినియోగించని రూ.2.5 కోట్లను సైతం తాను ఖర్చు చేసినట్లు బండి సంజయ్ తెలిపారు. వాస్తవానికి స్థానిక సమస్యల పరిష్కారానికి సంబంధించి కేంద్రం ఏటా కేటాయిస్తున్న ఎంపీ ల్యాడ్స్ నిధులు సరిపోవడం లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయా నిధులను ఏటా పెంచాలని కోరుతూ ఇప్పటికే ఎంపీల నుంచి కేంద్రానికి అనేక విజ్ఞప్తులు వెళ్లాయని తెలిపారు. అయినప్పటికీ ఎంపీ ల్యాడ్స్ నిధులే ఖర్చు చేయడం లేదంటూ ఎంపవర్డ్ ఇండియన్ సంస్థ ప్రచారం చేయడం అన్యాయమని పేర్కొన్నారు. ఎంపీ ల్యాడ్స్ నిధుల కేటాయింపు, ఎంపీల ప్రతిపాదనలు, జిల్లా కలెక్టర్ల ఆమోదం, వివిధ శాఖల అధికారుల కార్యాచరణ, అమలు, పనుల పూర్తి వరకు అనేక దశలు ఉన్నాయని తెలిపారు. ఇవేవీ పట్టించుకోకుండా ఏకపక్షంగా పార్లమెంట్ సభ్యులు ఎంపీ ల్యాడ్స్ నిధులనే వినియోగించుకోవడం లేదని ఆరోపణ చేయడమంటే బట్ట కాల్చి మీద వేయడమేనని మండిపడ్డారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేందుకు మరో 7 నెలల సమయం ఉన్నప్పటికీ తన వద్ద ఎంపీ ల్యాడ్స్ నిధులే మిగలలేదని, ఆ నిధులకు సంబంధించిన ప్రతిపాదనలన్నీ ఎప్పుడో సంబంధిత జిల్లాల కలెక్టర్లకు పంపామని వివరించారు. స్థానిక సమస్యల పరిష్కారం కోసం తన వద్దకు వచ్చే ప్రజల విజ్ఞప్తులను పరిష్కరించేందుకు అవసరమైన నిధుల కోసం సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) ఫండ్స్‌ను కూడా సేకరిస్తున్నామనే విషయాన్ని ఆ సంస్థ గుర్తుంచుకోవాలన్నారు. ఇకనైనా ఎంపీ ల్యాడ్స్ నిధులకు సంబంధించి నగదు కేటాయింపు, ఎంపీల ప్రతిపాదనలు, జిల్లా కలెక్టర్ల ఆమోదం, వివిధ శాఖల అధికారుల కార్యాచరణ, అమలు, పనుల పూర్తి వరకు దశలవారీగా వాస్తవాలను ఆ సంస్థ పరిగణనలోకి తీసుకుని, వాటిని ప్రజల ముందు ఉంచాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కోరారు.

## కొత్తగూడెం విమానాశ్రయ ప్రతిపాదనపై సానుకూలత

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు ప్రతిపాదనకు సంబంధించి నాలుగు నుంచి ఐదు ప్రత్యామ్నాయ స్థలాలను పరిశీలించేందుకు కేంద్ర సాంకేతిక బృందం సెప్టెంబర్ 7న తెలంగాణలో పర్యటించనుంది. న్యూఢిల్లీలో మంగళవారం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడితో సమావేశమైన అనంతరం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ విషయాన్ని వెల్లడించారు. గతంలో పరిశీలించిన రెండు స్థలాలు సాంకేతిక కారణాలతో విమానాశ్రయ నిర్మాణానికి అనుకూలంగా లేవని తేలడంతో, తాజాగా నాలుగు నుంచి ఐదు ప్రత్యామ్నాయ స్థలాలను గుర్తించినట్లు మంత్రి తెలిపారు. ఈ స్థలాల్లోని భౌగోళిక, వాతావరణ పరిస్థితులతోపాటు విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన సాంకేతిక సాధ్యాసాధ్యాలను కేంద్ర బృందం క్షేత్రస్థాయిలో పరిశీలిస్తుందని చెప్పారు.

కేంద్ర సాంకేతిక బృందం నివేదిక అనుకూలంగా వచ్చిన అనంతరం కొత్తగూడెం విమానాశ్రయం ఏర్పాటుకు అవసరమైన తదుపరి చర్యలను కేంద్ర ప్రభుత్వం చేపడుతుందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. తెలంగాణలోని మామునూరు (వరంగల్), ఆదిలాబాద్ విమానాశ్రయాల ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెప్టెంబర్ 2న కేంద్ర ప్రభుత్వంతో చర్చించే అవకాశం ఉందని పేర్కొన్నారు.

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తండ్రి, దివంగత ఎర్రన్నాయుడు తన చిరకాల మిత్రుడని మంత్రి తుమ్మల గుర్తుచేసుకు న్నారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఉన్న ఈ ప్రాంత ప్రాధాన్యాన్ని, జిల్లా ప్రజలకు విమానాశ్రయం అవసరాన్ని కేంద్ర మంత్రికి వివరించినట్లు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల దీర్ఘకాల ఆకాంక్షను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లాను. నా విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి,
వెంటనే కేంద్ర సాంకేతిక బృందాన్ని పంపేందుకు చర్యలు చేపట్టిన కేంద్ర మంత్రి శ్రీ రామ్మోహన్ నాయుడికి, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు' అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## హైడ్రా రంగనాథ్‌కు హైకోర్టులో ఊరట

**హైదరాబాద్,సెప్టెంబర్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు తెలంగాణ హై కోర్టులో ఊరట లభించింది. శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ కేసులో ఆయనపై సింగిల్ బెంచ్ ఇచ్చిన ఆర్డర్‌ను డివిజన్ బెంచ్ సస్పెండ్ చేసింది. తదుపరి విచారణ నవంబర్ 3వ తేదీకి న్యాయస్థానం వాయిదా వేసింది. అప్పటి వరకు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ని మార్చాలనే సింగిల్ బెంచ్ ఆర్డర్‌ను తాత్కాలికంగా డివిజన్ బెంచ్ సస్పెండ్ చేసింది. తదుపరి ఆదేశాల వరకు లోతుకుంటా భూముల జోలికి వెళ్లవద్దని హై కోర్టు స్పష్టం చేసింది. హైడ్రా కమిషనర్ రంగనాథ్ తరపున హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు మాజీ సీజే జస్టిస్ రాజీవ్ శక్దర్ వాదనలు వినిపించారు. శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ కేసుపై అప్పీల్‌కు హైడ్రా కమిషనర్ వెళ్లిన విషయం తెలిసిందే. ఇదే కేసులో రంగనాథ్‌ని తప్పించి మరో అధికారిని నియమించాలని సింగిల్ జడ్జి గతంలో తీర్పునిచ్చారు. ఈ క్రమంలోనే సింగిల్ జడ్జి తీర్పుని హైడ్రా కమిషనర్ రంగనాథ్ డివిజన్ బెంచ్‌లో సవాల్ చేశారు.

# రాహుల్ గాంధీపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

- దుర్మార్గ చర్యగా అభివర్ణించిన మంత్రి జూపల్లి



**నాగర్ కర్నూల్,సెప్టెంబర్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయించడం కేంద్ర ప్రభుత్వ దుశ్చర్య అని తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ మత రాజకీయాలకు తెర లేపారని ధ్వజమెత్తారు. ప్రధానమంత్రి అవకాశాలు వచ్చిన సోనియాగాంధీ కుటుంబం తీసుకోలేదని చెప్పుకొచ్చారు. రాహుల్ గాంధీపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టినందుకు.. నిరసనగా ఈరోజు (మంగళవారం) నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం అంబేద్కర్ చౌరస్తా వద్ద గంటసేపు రోడ్డుపై బైఠాయించి మంత్రి జూపల్లి కృష్ణారావు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడారు. రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర నిర్వహించి దేశ ప్రజలను చైతన్యం చేశారని మంత్రి జూపల్లి ప్రస్తావించారు. అలాంటి కుటుంబంపై ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేయడం దుశ్చర్యగా భావిస్తున్నామని అన్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే.. ఉత్తరప్రదేశ్‌లోని అల్ది హల్ద్వానిలోని ర్యాలీ వేదికను ఎక్కారని.. శుద్ధి చేసిన వారిపై కేసు నమోదు చేయకుండా.. ఆ విషయాన్ని ప్రశ్నించిన రాహుల్ గాంధీపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టడమేంటని ప్రశ్నించారు. 'మోదీ హటావో దేశ్‌కి బచావో.. ప్రజాస్వామ్యాన్ని కాపాడండి' అని మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొన్నారు.

## స్వదేశీ నినాదంతో ముందుకు సాగండి

(మొదటి పేజీ తరువాయి)

దూసుకుపోతోందని అన్నారు. భారత దేశ ప్రగతిని ఇలాగే కొనసాగించాల్సిన అవసరం ఉందని కూడా ప్రధాని చెప్పారు. ఆత్మనిర్భరత సాధించడం అవసరమని మరోసారి చెప్పారు. స్వదేశీ వస్తువులకు దేశ ప్రజలు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అనవసర విదేశీ పర్యటనలు, బంగారం కొనుగోళ్లు వద్దని అన్నారు. విదేశీ మారకనిల్వల పొదుపు కోసం భారత్‌లోనే వివాహాది శుభకార్యాలు జరుపుకోవాలని సూచరించారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు అభినందనలు తెలిపిన ఆయన.. గతంలో చేసిన విజ్ఞప్తినే మరోసారి గుర్తుచేశారు. స్వదేశీ వస్తువులనే కొనుగోలు చేయాలని, విదేశీ ప్రయాణాలు వద్దని, అవసరం లేకుండా బంగారం కొనొద్దని మరోసారి కోరారు. ప్రస్తుతం కిర్గిస్థాన్ పర్యటనలో ఉన్న ఆయన ఈ మేరకు ఇన్‌స్టా వీడియో విడుదల చేశారు. దేశ ప్రజలకు అభినందనలు. 7.8? వృద్ధి గొప్ప విషయం. ప్రజల సంకల్ప బలం, కృషికి ఇది నిదర్శనం. ప్రపంచం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో భారత్ ఈ అసాధారణ ఘనతను దక్కించుకుంది. ప్రపంచం యుద్ధంలో మునిగిపోయింది. ఎటుచూసినా యుద్ధ వార్తలే.. సంక్షోభాలే. సరఫరా గొలుసు పూర్తిగా దెబ్బతింది. 2020లో కొవిడ్ తర్వాత నుంచి నేటి వరకు ఎక్కడా స్థిరత్వం కనిపించడం లేదు. అయినా భారత్ పురోగమిస్తోందని మోదీ తన వీడియోలో పేర్కొన్నారు. పర్యటనల కోసం విదేశాలకు వెళ్లొద్దు. విదేశాల్లో డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు దూరంగా ఉండండి. 'భారత్‌లోనే వివాహం చేసుకోండి' అనే మంత్రాన్నే మనం పాటిద్దాం. అవసరం లేకపోతే బంగారాన్ని కొనడం మానుకోండి. స్థానికంగా తయారైన వస్తువులు, సేవలు ఎంత ఎక్కువగా ఎంచుకుంటే.. దేశం అంత ఎక్కువగా అభివృద్ధి చెందుతుంది. మనం స్వావలంబనకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఉంటే.. స్వాతంత్య్రం వచ్చి 100 ఏళ్లు పూర్తయ్యేనాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదుగుతామనే విశ్వాసం నాకు ఉందని మోదీ పేర్కొన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంచనా వేసిన 7 శాతం కంటే ప్రస్తుత వృద్ధి రేటు ఎక్కువ. అమెరికా- ఇరాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో అంతర్జాతీయంగా అనిశ్చితులు, ఇంధన సరఫరాకు అవరోధాలు వంటి పరిస్థితులను తట్టుకొని భారత ఆర్థిక వ్యవస్థ రాణించడం విశేషం. ఈ వృద్ధిని దేశ ప్రజలు వేడుకలా నిర్వహించుకోవాలి. అదే సమయంలో వికసిత్ భారత్ దిశగా కృషి చేయాలి. 140 కోట్ల మంది ప్రజల ఐక్యత.. దేశాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్తుందని ప్రధాని అన్నారు.

## భారత్‌కు మరిన్ని ఎస్-400 ట్రయంఫ్ క్షిపణి వ్యవస్థ

(మొదటి పేజీ తరువాయి)

గతేడాది ఆపరేషన్ సిందూర్‌లో అదరగొట్టింది. శత్రువుల వైపు నుంచి వచ్చిన ప్రమాదాలను విజయవంతంగా అడ్డుకోవడంలో ఈ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసిందని భారత రక్షణ వర్గాలు తెలిపాయి. ఎస్-400 పనితీరుకు సంబంధించి పశ్చిమ వైమానిక కమాండ్ అధిపతి ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా గతంలో ఓ పోడ్‌కాస్ట్‌లో కీలక విషయాలు వెల్లడించారు. పాకిస్థాన్ వైమానిక దళానికి చెందిన నిఘా విమానాన్ని 314 కి.మీ. దూరంలో ఎస్-400 కూల్చివేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఇంత దూరంలో భూమి నుంచి ప్రయోగించిన గగనతల రక్షణ క్షిపణి లక్ష్యాన్ని ఛేదించడం అత్యంత అరుదని నాడు రక్షణ రంగంలో చర్చ కూడా జరిగింది. ఎస్-400 అనేది ఒకే మిసైల్ కాదు. ఇందులో అత్యాధునిక రాడార్లు, కమాండ్ వ్యవస్థలు, వివిధ రకాల క్షిపణులు వంటి అనేక భాగాలుంటాయి. వీటిలోని కొన్ని క్షిపణులకు 400 కి.మీ. వరకు లక్ష్యాలను ఛేదించగల సామర్థ్యం ఉంటుంది. దీంతో శత్రు విమానాలు భారత గగనతలానికి చేరకముందే వాటిని గుర్తించి ఎదుర్కోగలవు. ఈ కారణంగానే భారత్ తన బహుళస్థాయి వైమానిక రక్షణ వ్యవస్థలో ఎస్-400కు అధిక ప్రాధాన్యం ఇస్తోంది. 2018లో కుదిరిన తొలి ఒప్పందం ప్రకారం.. భారత్ మొత్తం 5 ఎస్-400 యూనిట్లను కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఇందులో ఇప్పటివరకు 4 యూనిట్లు భారత్‌కు అందాయి. ఇంకో యూనిట్ నవంబర్ నాటికి అందే అవకాశముంది. తాజాగా మరో 5 యూనిట్ల కోసం భారత్ ఆసక్తి చూపుతోందని సమాచారం.

## యధావిధిగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్

(మొదటి పేజీ తరువాయి)

చేసిన పిటిషన్‌లో ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకపోవడంతో పథకాల అమలును నిలిపివేస్తూ సింగిల్ జడ్జి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ 2014 నుంచి అమలవుతున్న సంక్షేమ పథకాలపై పిటిషన్ దాఖలైందన్నారు. ఈ పథకాల అమలు.. పిటిషనర్‌పై ఎలాంటి ప్రభావం చూపడంలేదని, అతని హక్కులకూ భంగం వాటిల్లలేదని, అంతేకాకుండా పథకం లబ్ధిదారు కూడా కాదన్నారు. ఇది ప్రజాప్రయోజన వ్యాజ్యం కాదని పేర్కొన్నారు. షాదీ ముబారక్ లాంటి పథకాన్ని సుప్రీంకోర్టు అనుమతించిందని, అలాంటిదే కల్యాణలక్ష్మి పథకమన్నారు. ఈ పిటిషన్ సింగిల్ జడ్జి వద్ద విచారణార్హం కాదని, ప్రభుత్వ విధాన నిర్ణయాలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారించే పరిధి ఈ డివిజన్ బెంచ్‌కు ఉందన్నారు. పథకం అమలుపై ఉన్న మధ్యంతర ఉత్తర్వులను ఎత్తివేయాలని కోరారు. ఏజీ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం.. స్టేను ఎత్తివేస్తూ ఆదేశాలు జారీ చేసింది.

## ప్రశాంతంగా గణేశ్ ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

ఉత్సవాలు ప్రశాంతంగా జరగడంపై చర్చించినట్లు చెప్పారు. సామూహిక ఉత్సవాలు జరిగేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గణేశ్ మండపాల నిర్వహణ, శానిటేషన్, భద్రత, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటుపై చర్చించామన్నారు. భక్తులకు మొక్కల పంపిణీ చేయాలని, చేనేత కండువాలు వాడాలని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితిని కోరామన్నారు.
మట్టి వినాయకులను వాడి... పర్యావరణాన్ని కాపాడాలని మంత్రి పిలుపునిచ్చారు. బోనాల ఉత్సవాల సమయంలో మంచి వర్షాలు కురవాలని అన్ని ఆలయాల్లో పూజలు చేసినట్లు తెలిపారు. వినాయక మండపాల్లో ఎల్‌నినో కష్టాల నుంచి గట్టెక్కించి.. మంచి వర్షాలు కురవాలని పూజలు చేయాలని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితికి ప్రభుత్వం నుంచి సూచించామన్నారు. కోర్టులను గౌరవిస్తూనే ఉత్సవాలు జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రజలే స్వచ్ఛందంగా ఉత్సవాలు జరుపుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.

## మత్స్యకారుల కుటుంబాలకు పింఛను పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

అనే మత్స్యకారునికి స్వయంగా సీఎం పింఛను సొమ్మును అందజేశారు. వారి కుటుంబాల యోగక్షేమాలు, సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించే పథకాల పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు. వేట సమయంలో ఎదురయ్యే ఇబ్బందులను కూడా సీఎం అడిగి తెలుసుకున్నారు. సముద్రంలో మత్స్యకారులు గల్లంతవుతున్న ఘటనలపై ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల దాదాపు 20 రోజుల పాటు సముద్రంలో కనిపించకుండా పోయిన కోనసీమకు చెందిన మత్స్యకారులను సురక్షితంగా తిరిగి తీసుకురావడంలో కోస్ట్‌గార్డ్, నేవీ, కేంద్ర మెరైన్ విభాగాల సహకారం తీసుకున్న విషయాన్ని సీఎం వారికి వివరించారు. మత్స్యకారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పథకాలు అమలవుతున్న తీరును సీఎం చంద్రబాబు వారిని అడిగి తెలుసుకున్నారు. మత్స్యకారుల సేవలో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న రూ.20 వేల ఆర్థిక సాయం వేట నిషేధ సమయంలో తమను ఆదుకుంటోందని మత్స్యకారులు సీఎంకు తెలిపారు. ఈ సమయంలోనే తమతో పాటు పడవలోకి రావాలని ఓ మత్స్యకారుడు సీఎంను ఆహ్వానించారు. వారి ఆహ్వానం మేరకు మత్స్యకారులతో కలిసి బోటులో ప్రయాణిం చారు. సముద్రంలో వేటకు వెళ్లినప్పుడు రోజువారీ జీవితం ఎలా ఉంటుంది? ఎన్ని గంటలు సముద్రంలో ఉండాలి? ఆ సమయంలో భోజనం ఎలా చేస్తారు? వంటి విషయాలను సీఎం అడిగి తెలుసుకున్నారు.

# మధ్యాహ్న భోజనంలో పురుగులు.. విద్యార్థుల ఆందోళన

**ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదంటూ ఆవేదన**

**నాణ్యమైన బియ్యంతో పరిశుభ్రమైన భోజనం అందించాలని విద్యార్థుల డిమాండ్**







**ఏటూరునాగారం: సెప్టెంబర్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మధ్యాహ్న భోజనంలో పురుగులు వస్తున్నాయని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ శాశ్వత పరిష్కారం లభించడం లేదని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యత సరిగా లేకపోవడంతో కొందరు విద్యార్థులు పాఠశాలలో భోజనం చేయకుండా ఇంటికి వెళ్లి భోజనం చేసి తిరిగి పాఠశాలకు వస్తున్నట్లు తెలిపారు. ఇలా ఇంటికి వెళ్లి తిరిగి రావడానికి సుమారు గంట సమయం పడుతోందని, దీంతో ఒక పీరియడ్‌లో బోధించే సబ్జెక్టును కోల్పోతున్నామని విద్యార్థులు వాపోతున్నారు. దీని వల్ల తమ చదువుపై కూడా ప్రభావం పడుతోందని తెలిపారు. "మాకు మంచి, నాణ్యమైన ఆహారం అందించి ఆరోగ్యంగా ఎదిగేలా చూడాలి. సమస్యపై ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదు చేశాం. అధికారులు వచ్చి పరిశీలించి వెళ్లిపోతున్నారు తప్ప శాశ్వత పరిష్కారం మాత్రం చూపడం లేదు" అని విద్యార్థులు పేర్కొంటున్నారు. ఈ విషయంపై పి సి డబ్ల్యూ ప్రతినిధి సంబంధిత వంట నిర్వాహకులను ప్రశ్నించగా, భోజన నిర్వహణ బాధ్యత తమది కాదని, వేరే వారి ఆధ్వర్యంలో జరుగుతుందని సమాధానం ఇచ్చినట్లు సమాచారం. పిల్లలకు అందించే బియ్యాన్ని సక్రమంగా శుభ్రపరచి, చెత్తాచెదారం, పురుగులు లేకుండా పరిశీలించి నాణ్యమైన భోజనం అందించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. పరిశుభ్రమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందితే పిల్లలు ఆరోగ్యంగా ఉంటూ చదువులో కూడా మరింత రాణించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థుల ఆరోగ్యానికి సంబంధించిన ఈ సమస్యను ఉన్నతాధికారులు వెంటనే పరిశీలించి, మధ్యాహ్న భోజనం నాణ్యతపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, పాఠశాల విద్యార్థులకు ప్రతిరోజూ పరిశుభ్రమైన, నాణ్యమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# అబ్బాపూర్ బంగారు పుస్తెలతాడు చోరీ కేసు ఛేదన: ముగ్గురు పాత నేరస్థుల అరెస్ట్




**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలోని అబ్బాపూర్ గ్రామంలో వృద్ధురాలి మెడలోని బంగారు పుస్తెలతాడు చోరీకి గురైన కేసును పోలీసులు ఛేదించారు. ఈ దొంగతనానికి పాల్పడిన ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి బంగారు ఆభరణాలు, దొంగిలించిన బైక్ మరియు నేరానికి ఉపయోగించిన వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. **నిందితుల వివరాలు:** ఈ కేసులో అరెస్ట్ అయిన వారిలో పెద్దపల్లి జిల్లా ఓదెల గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ సిరిగిరి ప్రసాద్ (20), నిర్మల్ జిల్లా బంగారుపేటకు చెందిన కూలీ పండుగ రమేష్ (38), మరియు నిజామాబాద్ జిల్లా సారంగాపూర్‌కు చెందిన కూలీ గుంజి గంగాధర్ (50) ఉన్నారు. వీరంతా గతంలో వివిధ కేసుల్లో జైలులో ఉన్న సమయంలో ఒకరికొకరు పరిచయమయ్యారు. **అబ్బాపూర్‌లో చోరీ జరిగిందిలా:** ప్రధాన నిందితుడు సిరిగిరి ప్రసాద్ జీవనోపాధి కోసం తిరుగుతూ అబ్బాపూర్ గ్రామంలోని ఒక ఇంటి వద్ద వృద్ధురాలు ఒంటరిగా ఉండటాన్ని గమనించి దొంగతనానికి ప్లాన్ వేశాడు. ఆగస్టు 19న మిగిలిన ఇద్దరితో కలిసి అబ్బాపూర్ చేరుకుని, రాత్రి సమయంలో గ్రామంలోని ఒక ఇంటి ముందున్న ఎరుపు రంగు హోండా షైన్ బైక్‌ను దొంగిలించారు. అనంతరం అర్ధరాత్రి వేళ బయటకు వచ్చిన వృద్ధురాలిని బెదిరించి ఆమె మెడలోని 4.280 తులాల బంగారు పుస్తెలతాడును తెంపుకుని పారిపోయారు **వాహనాల తనిఖీల్లో చిక్కిన దొంగలు:** చోరీ చేసిన సొత్తును దాచిపెట్టి, మళ్లీ దొంగతనాల కోసం అద్దెకు తీసుకున్న ఎర్టిగా కారులో రెక్కీ నిర్వహిస్తుండగా నిందితులు పోలీసులకు చిక్కారు. సెప్టెంబర్ 1న ఉదయం జమిలారావుపల్లి జంక్షన్ వద్ద ములుగు పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా పారిపోయేందుకు యత్నించిన వీరిని అదుపులోకి తీసుకుని విచారించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. **స్వాధీనం చేసుకున్న సొత్తు** నిందితుల నుంచి 4.280 తులాల బంగారం (2 పుస్తెలు, 3 గుండ్లు, 1 పుస్తెలతాడు), అబ్బాపూర్‌లో దొంగిలించిన హోండా షైన్ బైక్, మరో మోటార్ సైకిల్ (టీజీ 22 ఎ 2802) మరియు నేరానికి వాడిన ఎర్టిగా కారు (టీజీ 22 డీ 8601) ను స్వాధీనం చేసుకున్నారు. కేసును ప్రతిభావంతంగా ఛేదించిన సిఐ సురేష్, ఎస్ఐ వెంకటేష్ మరియు సిబ్బందిని ములుగు డిఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ నిరసన

**- ఆరు గ్యారెంటీలు.. 420 హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం: బడే నాగజ్యోతి, కాకులమర్రి లక్ష్మణ్ బాబు**




**ములుగు సెప్టెంబర్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ గారి పిలుపు మేరకు ములుగు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై పత్రిక సమావేశం నిర్వహించారు. ములుగులోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలును పూర్తిగా విస్మరించిందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఎదురైన ఇబ్బందులు, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించేందుకు ములుగు నియోజకవర్గంలో భారీ ఫ్లెక్సీలతో వినూత్న నిరసన ప్రదర్శన నిర్వహించినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? ఆరు గ్యారెంటీల పరిస్థితి ఏమిటి? ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీల్లో ఎన్ని అమలు చేశారు? అనే ప్రశ్నలను ప్రజల ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలుపై బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుందని నాయకులు స్పష్టం చేశారు. ప్రభుత్వ హామీలు, వాటి అమలు పరిస్థితిని ప్రజలకు స్పష్టంగా తెలియజేసే విధంగా భారీ ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి నిరసన కార్యక్రమం రేపు భారీ ఎత్తున నిర్వహిస్తున్నామని అన్నారు ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెట్టడం సరికాదని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ప్రజా సమస్యలను పక్కనపెట్టి ప్రచారానికి పరిమితం కాకుండా, ఇచ్చిన హామీలను అమలు చేయడంపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ, ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గ్రామగ్రామాన ప్రజలకు వివరిస్తూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు. ములుగు నియోజకవర్గంలో నిర్వహించబోయే ఈ నిరసనలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ మండలాల పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని అన్నారు, బడే నాగజ్యోతి, కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున నిరంతరం పోరాడుతుందని, ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన మాటను ప్రభుత్వం నిలబెట్టుకునే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రశ్నిస్తూనే ఉంటుందని తెలిపారు. ములుగు జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మన్ పోరిక గోవిందా నాయక్, ములుగు మున్సిపాలిటీ కౌన్సిలర్ , జిల్లా సీనియర్ నాయకులు అన్ని మండల పార్టీ మాజీ అధ్యక్షులు, ప్రజాప్రతి నిధులు, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు,

# సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలి

**● తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా కన్వీనర్లు పోడెం సమ్మయ్య, పల్లె నాగరాజు డిమాండ్**



**ఏటూరునాగారం: సెప్టెంబర్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఉద్యోగులు, ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) విధానాన్ని తక్షణమే రద్దు చేసి, పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను అమలు చేయాలని తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా కన్వీనర్లు పోడెం సమ్మయ్య, పల్లె నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పెన్షన్ విద్రోహ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా తమ నిరసనను వ్యక్తం చేస్తూ ఓపీఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పోడెం సమ్మయ్య, పల్లె నాగరాజు మాట్లాడుతూ సీపీఎస్ విధానం కారణంగా ఉద్యోగ విరమణ చేసిన పలువురు ఉద్యోగులకు నెలకు కేవలం రూ.1,000 నుంచి రూ.2,000 వరకు మాత్రమే పెన్షన్ అందుతున్న పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. జీవితాంతం ప్రభుత్వ సేవలో పనిచేసిన ఉద్యోగులకు ఇంత తక్కువ పెన్షన్ రావడం తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలను గుర్తించి సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను అమలు చేసి ఉద్యోగుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని వారు కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో గోనె రవీందర్, బానోత్ సూర్య, కొర్ర రాజన్న, బడుగు రాజు, పొన్నం సాంబయ్య, మాధురి, సులోచన, జయశ్రీ, శోభ, రవళిక తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**● ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్.. రూ.1,18,430 నగదు స్వాధీనం**



**ఏటూరునాగారం: సెప్టెంబర్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** పేకాట ఆడుతున్న వారిపై ఏటూరునాగారం పోలీసులు దాడి చేసి ఆరుగురిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.1,18,430 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఏటూరునాగారం ఎస్ఐ మహేష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం రాత్రి మంగపేట రోడ్డులోని చెంతల బోరు సమీపంలోని వ్యవసాయ భూమిలో కొంతమంది వ్యక్తులు గుమిగూడి పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఎస్ఐ మహేష్ ఆధ్వర్యంలో జీ. కృష్ణ, కే. ధ్రువ, జె. హరీష్, బి. సుధాకర్, పి. సదానందం, డి. చంద్రమోహన్, అశోక్‌లతో కలిసి పోలీసులు అక్కడికి చేరుకుని పేకాట స్థావరంపై దాడి చేశారు. ఈ దాడిలో ఉప్పు రాజేందర్, కుంభం రాజేష్, నర్సింహ, ఎస్‌కే అజ్మత్, మునిగల పూర్ణచందర్, కేశవేని వెంకన్నలను పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి పేకాటకు సంబంధించిన రూ.1,18,430 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏటూరునాగారం ఎస్ఐ మహేష్ తెలిపారు. మండలంలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# కాంగ్రెస్ పాలనపై సమరభేరికి సిద్ధం కావాలి

**● ములుగు మహా ధర్నాను విజయవంతం చేయాలి: బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్**



**మల్లంపల్లి మండల ప్రతినిధి సెప్టెంబర్ 01(పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2న ములుగులో నిర్వహించనున్న మహా ధర్నా, భారీ రాస్తారోకో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మల్లంపల్లి మండల అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, ములుగు జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు ములుగులో మహా ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆరోపిస్తూ ఈ నిరసన చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మల్లంపల్లి మండలంలోని అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు. సెప్టెంబర్ 2న ఉదయం 9 గంటలకు మల్లంపల్లి శివం గార్డెన్ నుంచి బైక్ ర్యాలీగా బయలుదేరి, ములుగులో జరిగే మహా ధర్నాలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు గులాబీ సైనికులు ఐక్యంగా కదిలి నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పాలెపు శ్రీనివాస్ కోరారు.

# నాయి బ్రాహ్మణ సంఘం ములుగు జిల్లా నూతన కమిటీ ఎన్నిక సెప్టెంబర్ 8 మంత్రి సీతక్క గారితో వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**ములుగు సెప్టెంబర్ 1 ( పి సి డబ్ల్యూ న్యూస్):** నాయి బ్రాహ్మణ సోదరులందరూ ములుగు జిల్లా నుండి ప్రతి గ్రామ,మండలాల నుండి అధిక మొత్తంలో జిల్లా ఎన్నికలలో పాల్గొని జిల్లా కమిటీ ఎన్నికను విజయవంతం చేయాలని కోరడమైనది. ఈ సందర్భంగా కల్యాణ కట్టల రాష్ట్ర అధ్యక్షులు అన్నశీ మోహన్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ సోదరులందరూ అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నందున మరియు మన హక్కుల సాధన కోసం యువతతో కూడుకున్న జిల్లా కమిటీ నీ వేసుకొని ముందుకు వెళ్లాలని కోరడమైనది. అదేవిధంగా జిల్లా కమిటీని కొంతమంది వారి స్వార్థపూరిత ఆలోచనలతో మండలాల నుండి రాకుండా చేసే ప్రయత్నం చేస్తున్న ప్రయత్నాన్ని ముక్త కంఠంతో వారిని సరైన సమాధానం చెబుతూ జిల్లా ఎన్నికకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సతీష్, వేణు, కుమారస్వామి, శ్రీకాంత్, తిరుపతి, ప్రభాకర్, నరసయ్య, నవీన్, రఘువీర్, రమేష్ తదితరులు పాల్గొనడం జరిగినది

# పేదల సామాజిక గౌరవానికి ప్రతీక నూతన రేషన్ కార్డు

## పేదల ఆర్థిక భారాన్ని తగ్గించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం: మంత్రి సీతక్క



**ములుగు జిల్లా సెప్టెంబర్01(పిసిడబ్ల్యూ న్యూస్):** పేదల సామాజిక గౌరవానికి నూతన రేషన్ కార్డు ప్రతీకగా నిలుస్తుందని, సంక్షేమ పథకాల ద్వారా పేద కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం ఆర్డీఓ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బోర్ఢదే హేమంత్ సహదేవరావుతో కలిసి మంత్రి అనసూయ సీతక్క ములుగు, మల్లంపల్లి మండలాల లబ్ధిదారులకు క్యూఆర్ కోడ్‌తో కూడిన నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ములుగు మండలానికి 1,809, మల్లంపల్లి మండలానికి 621 చొప్పున మొత్తం 2,430 నూతన రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ, రేషన్ కార్డులు లేని కారణంగా అర్హులైన పేదలు సన్నబియ్యం పథకానికి దూరం కావద్దనే ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం నూతన కార్డులను మంజూరు చేస్తోందని తెలిపారు. ఈ సంవత్సరంలో 12,802 నూతన రేషన్ కార్డుల ద్వారా 36,405 మంది కుటుంబ సభ్యులకు సన్నబియ్యం పథకం ప్రయోజనాన్ని అందిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 15 లక్షలకు పైగా నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసినట్లు వివరించారు. మార్కెట్‌లో సన్నబియ్యం కొనుగోలు చేయడం పేద కుటుంబాలకు భారంగా మారిందని, రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం అందించడంతో ఆ కుటుంబాలకు ఆర్థిక వెసులుబాటు కలుగుతోందని అన్నారు. గతంలో పెద్ద పరిమాణంలో ఉండే రేషన్ కార్డులను తీసుకెళ్లడంలో ఇబ్బందులు ఉండేవని, ప్రస్తుతం జేబులో సులభంగా తీసుకెళ్లగలిగేలా స్మార్ట్ కార్డులను రూపొందించి అందిస్తున్నామని తెలిపారు. రేషన్ సరుకులు పొందడానికే కాకుండా వివిధ ధ్రువపత్రాల జారీ, ఆరోగ్యశ్రీ తదితర అవసరాలకు కూడా రేషన్ కార్డు ఉపయోగపడుతుందని అన్నారు. అర్హులైన పేదలకు ప్రాధాన్యమిస్తూ నూతన కార్డులను అందిస్తున్నామని, ఇంకా కార్డులు అందని అర్హులకు రానున్న రోజుల్లో అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. మారుమూల ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పింఛన్ల దరఖాస్తుల గడువును మరో 15 రోజులు పొడిగించినట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు సుమారు 4 లక్షల మంది పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని, దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులను గుర్తిస్తామని తెలిపారు. అర్హులైన వారు తహసీల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలు లేదా మీ సేవా కేంద్రాలను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు అర్హులకు దరఖాస్తు ప్రక్రియలో సహకరించాలని కోరారు. ములుగు నియోజకవర్గానికి ఇప్పటివరకు 5 వేలకు పైగా ఇండ్లను లబ్ధిదారులకు అందించామని, ఇంకా అనేక పేద కుటుంబాలకు ఇండ్ల అవసరం ఉందని తెలిపారు. సర్వేలో గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాలు ములుగులో అధికంగా ఉన్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. రెండో విడతలో అర్హులైన పేదలకు ఇండ్లు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, గుడిసెల్లో నివసించే అర్హులైన కుటుంబాల వివరాలతో జాబితాలను ఖరారు చేసి పంపించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టే లబ్ధిదారులపై ఆర్థిక భారం తగ్గించేందుకు సిమెంట్ ధరల నియంత్రణపై ప్రభుత్వం పలు సిమెంట్ కంపెనీలతో చర్చలు జరుపుతోందని తెలిపారు. సన్నబియ్యం పంపిణీ, అర్హులైన కుటుంబాలకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాల ద్వారా పేదలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, ములుగు మున్సిపాలిటీ చైర్‌పర్సన్ చింత నిప్పుల చంద్రకళ, డీసీఎస్ఓ ఫైజల్ హుస్సేని, డీఎం కృష్ణవేణి, తహసీల్దార్లు, నూతన రేషన్ కార్డుల లబ్ధిదారులు, రేషన్ డీలర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# హెల్మెంట్, నంబర్ ప్లేట్ లేకుండా రోడ్లపై తిరుగుతున్న వాహనాలపై స్పెషల్ డ్రైవ్

● తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ



**తల్లాడ, సెప్టెంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ద్విచక్ర వాహనాలకు సరియైన నంబర్ ప్లేట్, హెల్మెంట్ లేకుండా వాహనాలు నడిపితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు. తల్లాడ లో మంగళవారం సరైన నంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలపై పోలీసులు స్పెషల్ డ్రైవ్ ద్వారా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. చైన్ స్నాచింగ్ వంటి నేరాలు పాల్పడి తప్పించుకునేందుకు నంబర్ ప్లేట్ లేకుండా తిరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు వైరా ఏసీపీ సారంగపాణి పర్యవేక్షణలో ముమ్మర తనిఖీ చెప్పటారు. సరైన నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనదారులకు జరిమానా విధించి, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించి, సరైన నెంబర్ ప్లేట్లు తెచ్చుకొని అమర్చిన వాహనాలకు వెసులుబాటు కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం నిర్లక్ష్యంగా రోడ్లపై వాహనాలు నిలపడం ద్వారానే జరుగుతున్నాయని, అదేవిదంగా మైనర్ పిల్లలకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వరాదని, రోడ్లపై తిరిగే వాహనాలకు తప్పనిసరిగా అన్ని ధ్రువీకరణ పత్రాలు ఉండాలని, ప్రతీ వాహనదారుడు హెల్మెట్ ధరించాలని సూచించారు. పెండింగ్ ఛానళ్లు చెల్లించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు తీసుకుంటున్న ట్రాఫిక్ నిబంధనలకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# యువ చైతన్య దీపం ఫౌండేషన్ ఆశ్రమానికి శ్రీకృష్ణ యాదవ సంఘం 5 వేల విరాళం..



**కొనరావుపేట, సెప్టెంబర్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండలం నిమ్మపల్లి (గొల్లపల్లి) గ్రామంలోని శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో యువ చైతన్య దీపం ఫౌండేషన్ ఆశ్రమానికి రూ.5,000 విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులకు యువ చైతన్య దీపం ఫౌండేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యపాత్ర పోషించిన ఫౌండేషన్ కొనరావుపేట మండల అధ్యక్షులు షేక్ నజీర్‌కు, గొల్లపల్లి శ్రీకృష్ణ యాదవ సంఘం పెద్దలకు, సంఘ సభ్యులందరికీ ఫౌండేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఫౌండేషన్ సేవా కార్యక్రమాల గురించి శేఖర్ సేనాపతి మాట్లాడుతూ.. "గత 13 సంవత్సరాలుగా యువ చైతన్య దీపం ఫౌండేషన్ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. గత జూలై నెలలో వేములవాడ పట్టణంలోని చెక్కపల్లి రోడ్, హన్మక్కపల్లి ప్రాంతంలో ఆశ్రమాన్ని ఏర్పాటు చేసి, దిక్కులేని వృద్ధులకు ఆశ్రయం కల్పించాం. మా సేవా సంకల్పానికి వేములవాడ నియోజకవర్గంలోని మండలాలు, గ్రామాల్లోని సామాజిక సంఘాలు అందిస్తున్న సహకారం మరువలేనిది. వారికి ఎప్పటికీ రుణపడి ఉంటాం" అని అన్నారు. సమాజంలో నిరాశ్రయులు, దిక్కులేని వృద్ధులకు అండగా నిలుస్తున్న యువ చైతన్య దీపం ఫౌండేషన్‌కు భవిష్యత్తులో కూడా ప్రజలు, సామాజిక సంఘాలు తమ సహాయ సహకారాలు అందించాలని శేఖర్ సేనాపతి కోరారు. సేవా కార్యక్రమాలకు ముందుకు వచ్చి విరాళం అందించిన శ్రీకృష్ణ యాదవ సంఘం సభ్యులను ఆయన అభినందించారు.

# మల్లంపల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

## గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేయాలి: మండల అధ్యక్షుడు చెరుకుపల్లి శ్రీకాంత్‌రెడ్డి





**మల్లంపల్లి మండల ప్రతినిధి సెప్టెంబర్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనలతో మల్లంపల్లి మండలంలోని మల్లంపల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ ఎన్నికను నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చెరుకుపల్లి శ్రీకాంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ ఎన్నికకు ముఖ్య అతిథులుగా ఆత్మ చైర్మన్ కొండం రవీందర్‌రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వాకిటి రామకృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బొక్క సత్తిరెడ్డి, డాక్టర్ హెల్త్ వింగ్ చైర్మన్ ఆనందపు రవిబాబు, డీసీసీ కార్యవర్గ ఎగ్జిక్యూటివ్ మెంబర్ చిట్టిరెడ్డి రామిరెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి కాగితౌజ్ దేవేంద్రచారి, మల్లంపల్లి యూత్ టౌన్ ప్రెసిడెంట్ ఎడ్ల అనిల్‌రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు తాళ్లపల్లి సాంబయ్యతో పాటు చందరాము, రాము, జోషి, జింక వేణు, కూచిన సురేష్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మల్లంపల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా పొనుగంటి రవీందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా ఐత బద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా కావటి కుమార్, సహాయ కార్యదర్శిగా గుండ రాజు, కోశాధికారిగా కూచన రమేష్ ఎన్నికయ్యారు. అలాగే గ్రామ కమిటీ సభ్యులుగా గూడెపు కరుణాకర్, మాచర్ల చంద్రమౌళి, గూడపు శ్రీనివాస్‌రెడ్డి, కొత్తపల్లి ఐలయ్య, పరికిపండ్ల సదానందం, కొంగ రమేష్, గుర్రాల ప్రశాంత్, భాషబోయిన సురేష్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చెరుకుపల్లి శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన కమిటీ గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. కార్యకర్తలకు, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మల్లంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ సాధించేలా ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

# ఇరుమల్ల అంజమ్మ సేవలు చిరస్మరణీయం

● పురావస్తు శాఖ జూనియర్ అసిస్టెంట్ అంజమ్మ పదవీ విరమణ కార్యక్రమంలో ఏడి సాగర్








**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):** పురావస్తు శాఖలో మూడు దశాబ్దాలకు పైగా సేవలందించి పదవి విరమణ పొందిన అంజమ్మ ధన్యజీవి అని అవినీతి రహితంగా మంచికి మారుపేరుగా నిలిచి అందరి మన్ననలు పొంది ఈరోజు పదవి విరమణ పొందడం ఒకింతగా బాధ మరోరకంగా వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో వెలసిల్లాలని పురావస్తు శాఖ ఏడి సాగర్ అన్నారు. నగరంలోని గాయత్రీ నగర్ రోడ్ నెంబర్ 4 కు చెందిన ఇరుమల అంజమ్మ మల్లేశం దంపతులను పురావస్తు శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏడి సాగర్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని అలాగే పురావస్తు శాఖలో తన ఉద్యోగ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని తన కుటుంబం కోసం జీవితాన్ని ఛనంగా పెట్టి ముగ్గురు కుమార్తెలను ఉన్నతమైన విద్యను అందించిన ఘనత అంజమ్మ మల్లేశం దంపతులకే దక్కుతుందన్నారు. ముగ్గురు కుమార్తెలని కుంగిపోకుండా వారి కోసం అహర్నిశలు శ్రమించి ఉన్నతమైన ఉద్యోగాలు వచ్చేలా విద్యను అందించడం ప్రస్తుత సమాజంలో అభినందనీయమన్నారు. అటెండర్ గా తన ఉద్యోగ ప్రస్థానాన్ని మొదలుపెట్టి జూనియర్ అసిస్టెంట్ గా రిటైర్మెంట్ అయినా అంజమ్మ శేష జీవితం ఎలాంటి బాధరాబందీ లేకుండా సాఫీగా కొనసాగాలని అందరూ ఆకాంక్షించారు. గాయత్రి నగర్ రోడ్ నెంబర్ 4 పీపుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గొట్టిముక్కల కృష్ణ ప్రసాద్ తో పాటు కాలనీవాసులందరూ అన్యమను ఘనంగా గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పురావస్తు శాఖ యావత్తు ఉద్యోగులు, అధికారులు, సిబ్బంది, గాయత్రి నగర్ పీపుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ విద్యార్థులకు శాపంగా మారనున్న జీవో 97ను రద్దు చేయాలి

## పేద విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడుతోంది: బీఆర్ఎస్ యువజన విభాగం



**మల్లంపల్లి మండల ప్రతినిధి సెప్టెంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** పాలిటెక్నిక్ కళాశాలల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ 97ను వెంటనే రద్దు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని బీఆర్ఎస్ మల్లంపల్లి మండల యూత్ అధ్యక్షుడు మొర్రి రాజు యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా ప్రభుత్వం జీవో 97ను తీసుకొచ్చిందని ఆరోపించారు. పాలిటెక్నిక్, ఐటీఐ వంటి సాంకేతిక విద్యా కోర్సులను పేద విద్యార్థులకు దూరం చేసే ప్రమాదం ఉందన్నారు. పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేసే నిర్ణయంతో విద్యార్థులు, ఉపాధ్యాయుల్లో ఆందోళన నెలకొందని తెలిపారు. జీవో 97ను వ్యతిరేకిస్తూ విద్యార్థులు ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తుంటే ప్రభుత్వం వారిపై అణచివేత ధోరణి అవలంబించడం సరికాదన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం వారి ఆందోళనలను అణచివేయడం దుర్మార్గమని విమర్శించారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పబ్లిక్‌ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ విధానంలో కొనసాగుతున్న నేపథ్యంలో భవిష్యత్తులో పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్యా అవకాశాల విషయంలో అన్యాయం జరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదలలో జాప్యం కారణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాలల్లో మెరుగైన మౌలిక వసతులు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందించాలని కోరారు. జీవో నంబర్ 97లోని పాలిటెక్నిక్ కళాశాలలకు సంబంధించిన అంశాలపై ప్రభుత్వం పునరాలోచించి, విద్యార్థులకు అనుకూలమైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు వారి పోరాటానికి బీఆర్ఎస్ యువజన విభాగం పూర్తి మద్దతుగా నిలుస్తుందని, అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని మొర్రి రాజు యాదవ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లంపల్లి వార్డు మెంబర్ ఎండీ పాషా, యువజన నాయకులు కుక్కల సంపత్, ఎస్.కె. అంకుస్ పాషా, నరేష్‌తో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వినాయక చవితి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



### - అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి: మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 01(పిసిడబ్ల్యూ న్యూస్):** వినాయక చవితి ఉత్సవాలు, గణేష్ నిమజ్జన కార్యక్రమాలను నగరంలో ప్రశాంత వాతావరణంలో, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆదేశించారు.వినాయక చవితి ఉత్సవాలు, గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై మున్సిపల్ కమిషనర్, సంబంధిత శాఖల అధికారులతో మేయర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలోని ప్రధాన రహదారులు, వినాయక మండపాలు ఏర్పాటు చేసే ప్రాంతాలు, గణేష్ విగ్రహాల ఊరేగింపు మార్గాలు, ప్రధాన కూడళ్లు, నిమజ్జన ప్రాంతాల్లో చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు.రోడ్ల మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలిగణేష్ విగ్రహాల ఊరేగింపు జరిగే ప్రధాన రహదారుల్లో గుంతలు, దెబ్బతిన్న రోడ్లను గుర్తించి ప్యాచ్ వర్క్‌ను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని మేయర్ ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో గ్రావెల్ వేయడంతో పాటు వర్షాల కారణంగా ఏర్పడిన గుంతలు, నీరు నిలిచే ప్రాంతాలను ప్రత్యేకంగా పరిశీలించి భక్తులు, వాహనదారులు, గణేష్ విగ్రహాలను తరలించే వాహనాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రధాన ప్రాంతాల్లో ప్రత్యేక లైటింగ్ప్రధాన కూడళ్లు, వినాయక మండపాలు, ఊరేగింపు మార్గాలు, నిమజ్జన పాయింట్ల వద్ద వీధి దీపాలు పూర్తిస్థాయిలో పనిచేసేలా చూడాలని విద్యుత్ విభాగం అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా టవర్ సర్కిల్‌తో పాటు ప్రధాన జంక్షన్లలో ప్రత్యేక లైటింగ్ ఏర్పాటు చేయాలని, మరమ్మతులకు గురైన వీధి దీపాలను వెంటనే సరిచేయాలని సూచించారు.నిమజ్జన సమయంలో రాత్రివేళ భక్తులు, పోలీసు, మున్సిపల్ సిబ్బందికి స్పష్టమైన వెలుతురు ఉండేలా అవసరమైన ప్రాంతాల్లో అదనపు లైటింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.భక్తులకు తాగునీటి సౌకర్యంవినాయక మండపాలు, ప్రధాన కూడళ్లు, ఊరేగింపు మార్గాలు, నిమజ్జన ప్రాంతాల్లో భక్తుల కోసం సురక్షితమైన తాగునీటి సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో తాగునీటి ట్యాంకర్లు, వాటర్ క్యాన్లు, ప్రత్యేక తాగునీటి పాయింట్లు ఏర్పాటు చేయాలని సూచించారు.భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలను ముందుగానే గుర్తించి అక్కడ నిరంతరంగా తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. నిమజ్జన ప్రాంతాల్లో భద్రతకు ప్రాధాన్యంగణేష్ నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో రోడ్లు, లైటింగ్, పారిశుధ్యం, తాగునీరు, బ్యారికేడింగ్, అత్యవసర సేవలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని మేయర్ ఆదేశించారు.భక్తులు సురక్షితంగా నిమజ్జన ప్రాంతాలకు వెళ్లి వచ్చేలా ప్రత్యేక మార్గాలను ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన చోట్ల హెచ్చరిక బోర్డులు, సూచిక బోర్డులు, బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రమాదకర ప్రాంతాలకు భక్తులు వెళ్లకుండా తగిన నియంత్రణ చర్యలు చేపట్టాలని తెలిపారు.పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి నిమజ్జన ప్రాంతాల్లో చెత్త పేరుకుపోకుండా ప్రత్యేక పారిశుధ్య బృందాలను ఏర్పాటు చేయాలని పారిశుధ్య విభాగాన్ని ఆదేశించారు. గణేష్ ఊరేగింపు జరిగే మార్గాల్లో ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలని, వినాయక మండపాల పరిసరాలు, ప్రధాన కూడళ్లు, నిమజ్జన ప్రాంతాల్లో ప్రతిరోజూ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలుగణేష్ విగ్రహాల ఊరేగింపు సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీస్ శాఖతో సమన్వయం చేసుకోవాలని మున్సిపల్ అధికారులకు మేయర్ సూచించారు. ప్రధాన ఊరేగింపు మార్గాల్లో అవసరమైన రోడ్డు మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు, విద్యుత్ తీగల పరిశీలన తదితర పనులను ముందుగానే పూర్తి చేయాలని తెలిపారు. అధికారులకు స్పష్టమైన బాధ్యతలువినాయక చవితి ఉత్సవాలకు సంబంధించి ఒక్కో విభాగానికి, ఒక్కో అధికారికి స్పష్టమైన బాధ్యతలు కేటాయించాలని మున్సిపల్ కమిషనర్‌కు మేయర్ సూచించారు. కేటాయించిన ప్రాంతాల్లో అధికారులు స్వయంగా పర్యటించి పనులను పరిశీలించి, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు.క్షేత్రస్థాయిలో అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ సమస్యలను వెంటనే పరిష్కరించేలా ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలిగణేష్ మండపాల ఏర్పాటు నుంచి నిమజ్జనం పూర్తయ్యే వరకు మున్సిపల్ కార్పొరేషన్, పోలీస్, విద్యుత్, పారిశుధ్యం, ఇంజనీరింగ్, తాగునీటి విభాగాలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని మేయర్ పేర్కొన్నారు. ఏ చిన్న సమస్య ఎదురైనా వెంటనే స్పందించి పరిష్కరించే విధంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ,"వినాయక చవితి నగర ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే ముఖ్యమైన పండుగ. వినాయక మండపాల ఏర్పాటు నుంచి గణేష్ నిమజ్జనం పూర్తయ్యే వరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం నగరపాలక సంస్థ బాధ్యత.రోడ్లు, ప్యాచ్ వర్క్, గ్రావెల్, లైటింగ్, తాగునీరు, పారిశుధ్యం, నిమజ్జన ప్రాంతాల్లో అవసరమైన అన్ని సౌకర్యాలను ముందుగానే పూర్తి చేయాలి. అధికారులు తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలి. గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా, భక్తిపూర్వక వాతావరణంలో జరిగేలా ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలి" అని అన్నారు.ప్రజలు, వినాయక మండపాల నిర్వాహకులు కూడా అధికారులకు సహకరించాలని మేయర్ విజ్ఞప్తి చేశారు. నిమజ్జన కార్యక్రమాల్లో ప్రభుత్వం, పోలీస్ శాఖ, నగరపాలక సంస్థ సూచించే మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు.కరీంనగర్ నగరంలో వినాయక ఉత్సవాలు, గణేష్ నిమజ్జనం ఆదర్శవంతంగా, ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు నగరపాలక సంస్థ అన్ని చర్యలు చేపడుతుందని మేయర్ తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, డీఈలు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి స్టేట్ చీఫ్ రామచంద్రరావు హౌస్ అరెస్ట్ దుర్మార్గం.. అప్రజా స్వామికం.....

### బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం .....

**కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** నల్లగొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి నివాసంపై కాంగ్రెస్ శ్రేణులు దాడి చేసిన నేపథ్యంలో పరామర్శించేందుకు వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావును పోలీసులు అక్రమంగా హౌస్ అరెస్ట్ చేయడాన్ని, కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ఇటువంటి అప్రజాస్వామిక చర్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, రామచందర్రావు అరెస్టు దుర్మార్గమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం అన్నారు.. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్రావు అక్రమ హౌస్ అరెస్టును ఖండిస్తూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున కరీంనగర్లోని తెలంగాణ చౌక్ లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు. బీజేపీకి రాష్ట్రంలో రోజురోజుకూ పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకనే, అధికార పార్టీ నేతలు అరాచకాలకు దిగుతున్నారని విమర్శించారు. నల్లగొండలో బీజేపీ జిల్లా అధ్యక్షుడి కుటుంబ సభ్యులపై, ఆయన తల్లిపై భౌతిక దాడులు చేసిన గూండాలను





వదిలేసి, బాధితులను పరామర్శించడానికి వెళ్తున్న రాష్ట్ర అధ్యక్షుడిని గృహనిర్బంధం చేయడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎమర్జెన్సీని మించిన అరాచక పాలన సాగుతోందని, శాంతిభద్రతలను కాపాడటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మల్లేశం మండిపడ్డారు. దాడులకు పాల్పడిన కాంగ్రెస్ నాయకులను తక్షణమే అరెస్ట్ చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ శ్రేణుల ఆధ్వర్యంలో ఉధృతమైన ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. అరెస్టులకు బిజెపి భయపడదని , ప్రభుత్వ నిరంకుశ, ప్రజావ్యతిరేక విధానాలపై తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని సాయిని మల్లేశం స్పష్టం చేశారు. బిజెపి సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు రాష్ట్ర కార్యవర్గ సభ్యులుఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రవెల్లి సంపత్ రావు, గుజ్జ శ్రీనివాస్ రావు, వైద రామానుజమ్, నాంపల్లి శ్రీనివాస్, సిహెచ్ నరసింహ రాజు, కనుమల్ల గణపతి, దండు కొమరయ్య, పుప్పాల రఘు, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు నేరెడ్ల ప్రవీణ్ రెడ్డి జిల్లా అధ్యక్షులు సంగా నరేష్, , బోయిని శ్రీనివాస్ కార్పొరేటర్లుతోట అనిల్ కోడూరి చంద్ర, పొన్నం మొండయ్య , ఏన్నం ప్రకాష్ , గాజేశివరాం , మండల జోన్ అధ్యక్షులు బండారి గాయత్రితనుకు సాయికృష్ణ, పాదం శివరాజ్, అవుదుర్తి శ్రీనివాస్జాడి బాలరెడ్డి, కంది రాజిరెడ్డి చింతం శ్రీనివాస్ , బింగి వేణు కుంట తిరుపతి, తిప్పర్తి నికేష్, అడిచెర్ల రాజు కాదర్ల విమల్ కుమార్, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు పర్వేజ్ ముత్యాల జగన్ రెడ్డి , కచ్చకాయల రాజు లతోపాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘూశకుర్తిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం.



**కరీంనగర్,సెప్టెంబర్01(పీసీడబ్ల్యూ న్యూస్):** లయన్స్ క్లబ్ కరీంనగర్ ఆధ్వర్యంలో ఘూశకుర్తి గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన ఆరోగ్య సేవలను అందించారు. శిబిరానికి గ్రామస్తుల నుంచి విశేష స్పందన లభించింది.లయన్స్ క్లబ్ కార్యక్రమాన్ని కంభం ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించగా, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు శిబిరానికి హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిందం ఆంజనేయులును లయన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. శిబిరం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన వార్డు సభ్యుడు వి. రాజశేఖర్, అలాగే గ్రామస్థులకు బీపీ పరీక్షలు నిర్వహించిన ఆర్ఎంపీ చి. ఆంజనేయులులను కూడా సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కరీంనగర్ అధ్యక్షుడు మ్యాడం శివకాంత్, మెతుకు కె. చైతన్య, ఐత సూరజ్, కోల అన్నారెడ్డితో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఆరోగ్య సేవలను చేరువ చేయడమే లక్ష్యంగా ఇటువంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు.

# దివ్యాంగులకు రూ.6 వేలు పెన్షన్ ఇవ్వాలి

- 5న ఖమ్మంలో నేషనల్ కాన్ఫరెన్స్
- విహెచ్‌పిఎస్ జాతీయ కోర్ కమిటీ చైర్మన్ గోపాల్‌రావు




**ఖమ్మం, ప్రతినిధి సెప్టెంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** దివ్యాంగులకు ఆరు వేల రూపాయల ఫించన్ ఇవ్వాలని, రాజకీయ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని విహెచ్‌పిఎస్ జాతీయ కోర్ కమిటీ చైర్మన్ ఎల్.గోపాల్‌రావు డిమాండ్ చేశారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం మధ్యాహ్నం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 5న ఖమ్మంలో నేషనల్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకున్న కొత్త పెన్షన్ దారులందరికీ దరఖాస్తు చేసుకున్న తేదీ నుండి మంజూరు చేయాలన్నారు. ఎన్నికల హామీ మేరకుస్థానిక సంస్థలలో దివ్యాంగులకు వెంటనే రాజకీయ రిజర్వేషన్లు ప్రకటించాలన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలలో నాలుగు శాతం ఉద్యోగాల భర్తీ చేయాలన్నారు. వికలాంగులరోస్టర్లు పది లోపు సవరించాలన్నారు. ఎస్ఆర్‌డి జిఓను తక్షణమే ఇవ్వాలన్నారు. డ్రెస్ కోడ్ ఉద్యోగాలలో 4 శాతం రిజర్వేషన్ల కల్పించాలన్నారు. దివ్యాంగుల శాఖ స్వతంత్రత జిఓ అమలు చేస్తూ అన్ని జిల్లాల్లో పూర్తి స్థాయి సిబ్బందిని నియమించాలన్నారు. సహకార సంస్థను బలోపేతం చేస్తూ ఖాళీ పోస్టులను భర్తీ చేయాలన్నారు. సంస్థకు ఉన్న ఆస్తులను దివ్యాంగుల సంక్షేమ అభివృద్ధికి ఉపయోగించాలన్నారు. ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. 50 లక్షల విలువెన ఆరోగ్య భద్రత బీమా కార్డు ఇవ్వాలన్నారు. దివ్యాంగుల డిమాండ్లను పరిశీలించి పరిష్కరించాలని, లేకుంటేవిహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని తెలిపారు. 5న జరిగే కాన్ఫరెన్స్‌ను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కోర్ కమిటీ వైస్ చైర్మన్ అందె రాంబాబు, విహెచ్‌పిఎస్ జాతీయ అధ్యక్షులు సుజాత సూర్యవంశీ, రాష్ట్ర అధ్యక్షులుకాళ్ల జంగయ్య, జాతీయ మహిళా అధ్యక్షురాలు సామినేని భవానీ చౌదరి, విహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు బొజ్జా జీవరత్నం, ఎంఎస్‌పి మాజీ అధ్యక్షులు అంజి మాదిగ, ఎంఆర్ పిస్ జిల్లా ఇన్‌ఛార్జి విజయ్ మాదిగ, విహెచ్‌పిఎస్ నాయకులు భారతి, పుల్లమ్మ, సీతారాములు, సాయి, ఎంఆర్‌పిస్ నాయకులు రాము మాదిగ, భాకీ శ్రీను మాదిగ, గాజుల నర్సింగరావు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం దృష్టికి లీడ్ క్యాప్ భూసమస్య..

### యూనిక్ మాల్‌లో
### 50 శాతం వాటా..
### న్యాయం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి
### పెంచుతాం: ఎమ్మెల్యే కవ్వంపల్లి




**కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 01 (పిసి డబ్ల్యూ న్యూస్):** లీడ్ క్యాప్ భూముల వ్యవహారంలో మాదిగలకు న్యాయం జరిగేలా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు కృషి చేస్తానని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. మాదిగలకు చెందిన భూముల పరిరక్షణ కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.మంగళవారం హైదరాబాద్లోని గచ్చిబౌలిలో ఉన్న లీడ్ క్యాప్ భూములను ప్రొఫెసర్ కాశీం, లీడ్ క్యాప్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి డాక్టర్ కవ్వంపల్లి పరిశీలించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ మాదిగల సంక్షేమం, అభివృద్ధి విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూల దృక్పథంతో పనిచేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో నిర్వహించిన కుల గణన ద్వారా సామాజిక న్యాయం పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి స్పష్టమైందని ఆయన పేర్కొన్నారు. లీడ్ క్యాప్ భూముల విషయంలోనూ ముఖ్యమంత్రి న్యాయం చేస్తారన్న నమ్మకం తనకు ఉందన్నారు.పది మంది ప్రతినిధులతో సీఎంను కలుస్తాం ఢిల్లీ పర్యటన నుంచి తిరిగి వచ్చిన అనంతరం లీడ్ క్యాప్ సమస్యలపై పది మంది సభ్యులతో కూడిన ప్రతినిధి బృందంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి పూర్తి వివరాలను నివేదిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఇందుకోసం లీడ్ క్యాప్ అసోసియేషన్ తరఫున పది మంది ప్రతినిధులను ఎంపిక చేయాలని ఆయన సూచించారు. లీడ్ క్యాప్ భూములను లీజుకు తీసుకున్న యునిక్ మాల్ కంపెనీ చేపట్టిన నిర్మాణాల్లో 50 శాతం వాటా లీడ్ క్యాప్ కు దక్కేలా ముఖ్యమంత్రిని కోరుతామని కవ్వంపల్లి తెలిపారు. లీడ్ క్యాపు న్యాయం జరిగేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రొఫెసర్ కాశీం మాట్లాడుతూ ఎస్సీల సంక్షేమానికి వచ్చే ఆర్థిక సంవత్సరం బడ్జెట్ లో రూ 500 కోట్లు కేటాయించాలన్నారు. ఈలోగా 200 కోట్లు విడుదల చేయాలని కోరారు. మాల,మాదిగలకు చెందిన భూములను లాక్కోవడం పాలకులకు పరిపాటిగా మారిందన్నారు. పార్కులు, ప్రాంగణాలు, రైతు వేదికలు, వైకుంఠ ధామాల నిర్మాణాలకు ప్రభుత్వం ఎస్సీల భూములనే లాక్కుంటున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు. దుద్దెడ ప్రాంతంలోగల లిడ్ క్యాప్ భూముల్లోనే కలెక్టరేట్, జిల్లా ఎస్పీ కార్యాలయాలు నిర్మించారని ఆయన గుర్తు చేశారు. పెట్రోల్ బంక్ కోసం ఇచ్చిన ఇతరులకు ఇచ్చిన లీజ్‌ను వెంటనే రద్దు చేయాలని ఆయన కోరారు. లీడ్ క్యాప్ భూముల పరిరక్షణతోపాటు చర్మ పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ పరిశ్రమని అభివృద్ధి పరిస్తే తెలంగాణ వ్యాప్తంగా ఉన్న గురుకులాల విద్యార్థులకు, ఆర్టీసీ,సింగరేణి కార్మికులకు, పోలీసుశాఖలో పని చేస్తున్న వారందరికీ షూలు తయారు చేసే ఇవ్వవచ్చని, దీని ద్వారా పరిశ్రమ అభివృద్ధితోపాటు ఎందరికో ఉపాధి అవకాశాలు ఏర్పడతాయన్నారు.లీడ్ క్యాప్ కళాకారుల యూనియన్ చైర్మన్ ఆరెపల్లి రాజేందర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కార్పొరేషన్ ఎండీ ప్రశాంత్, మేనేజర్ యాదయ్య, యూనియన్ నాయకులు పల్లెర్ల వీరస్వామి, రాంబాబు, నర్సింహ, ఓం ప్రకాష్, సతీష్, జాన్ దర్శనం తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ రూరల్, కొత్తపల్లి మండల అధ్యక్ష ఎన్నిక ప్రక్రియ ప్రారంభం

- డిసిసి కార్యాలయంలో మండల అధ్యక్ష ఎన్నికపై పార్టీ స్టడీ లతో సమావేశం
- కష్టపడ్డ కార్యకర్తలకే పట్టం
- పిసిసి పరిశీలకులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్
ప్రజాస్వామ్యబద్ధంగా మండల అధ్యక్షుల ఎంపిక - ఫక్రుద్దీన్
మీనాక్షి నటరాజన్ ఆదేశాలను అమలు చేస్తూ
80% కష్టపడ్డ కార్యకర్తలకే ప్రాధాన్యత: ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం




**కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 01(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ రూరల్, కొత్తపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నిక ప్రక్రియలో భాగంగా నేడు డిసిసి కార్యాలయంలో చొప్పదండి ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం అధ్యక్షతన ముఖ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పిసిసి పరిశీలకులుగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, పిసిసి ప్రధాన కార్యదర్శి ఫక్రుద్దీన్ హాజరై, అధ్యక్ష పదవులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులతో విడివిడిగా సమావేశమై వారి అభిప్రాయాలు సేకరించారు. ఈ సందర్భంగా పీసీసీ ప్రధాన కార్యదర్శి ఫక్రుద్దీన్ మాట్లాడుతూ..“కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ అసలైన కార్యకర్తలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి మా ఇద్దరినీ పరిశీలకులుగా కరీంనగర్ నియోజకవర్గానికి పంపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా పార్టీ శ్రేణుల సమక్షంలో అధ్యక్ష నియామక ప్రక్రియ చేపడుతున్నాము“ అన్నారు. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ..“రెండు మండలాలకు సంబంధించి అధ్యక్ష నియామకంలో భాగంగా సమావేశాలు నిర్వహిస్తున్నాము. అధ్యక్ష పదవి కోసం పార్టీ శ్రేణుల నుండి దరఖాస్తులు స్వీకరించాలని పిసిసి ఆదేశాలు జారీ చేసింది. గతంలో నియామక ప్రక్రియలో జాప్యం జరిగిన అనుభవం దృష్ట్యా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ సూచన మేరకు 80% కాంగ్రెస్ కోసం కష్టపడ్డ కార్యకర్తలకే ప్రాధాన్యత ఇచ్చేలా ఈ ప్రక్రియ జరుగుతుంది అని, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని ఆధ్వర్యంలో పనిచేయడం వల్ల మండల అధ్యక్షులకు, పార్టీ శ్రేణులకు, పార్టీకి మంచి పేరు రావాలనేదే ఈ నియామక ప్రక్రియ ముఖ్య ఉద్దేశం“ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17న సామూహిక సెలవు ప్రకటించాలి..

- ప్రభుత్వానికి జిల్లా ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల డిమాండ్
- జిల్లా అధ్యక్షులు షేక్ నిసార్ అహ్మద్




**కరీంనగర్,సెప్టెంబర్1(పిసిడబ్ల్యూ న్యూస్):** సెప్టెంబర్ 17న సామూహిక సెలవు ప్రకటించాలని కోరుతూ జిల్లా ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1, 2004న పాత పెన్షన్ విధానాన్ని రద్దు చేసి కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను అమలు చేయడం ద్వారా ఉద్యోగులు, ఉపాధ్యాయుల భవిష్యత్ సామాజిక భద్రతను ప్రభుత్వం దెబ్బతీసిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ.. సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనే డిమాండ్‌తో సెప్టెంబర్ 17న రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు సామూహిక సెలవు (మాస్ క్యాజువల్ లీవ్) కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. సెప్టెంబర్ 17న సామూహిక సెలవుకు అనుమతి ఇవ్వాలని, ఉద్యోగులు, ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొనేందుకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. జిల్లా అధికారులు సంబంధిత ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో సమన్వయం చేసుకుని సెప్టెంబర్ 17న చేపట్టనున్న సామూహిక సెలవు కార్యక్రమానికి సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.


## కాకతీయ ప్రభుత్వ కళాశాల ట్రూ జాబ్స్ సొల్యూషన్స్ మధ్య అవగాహన ఒప్పందం..



**హనుమకొండ, సెప్టెంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాకతీయ ప్రభుత్వ కళాశాల (స్వయంప్రతిపత్తి), హనుమకొండ మరియు ట్రూ జాబ్స్ సొల్యూషన్స్, హైదరాబాద్ మధ్య విద్యార్థులకు మెరుగైన ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, కెరీర్ మార్గదర్శకత్వం కల్పించే లక్ష్యంతో నేడు అవగాహన ఒప్పందం (MoU) కుదిరింది. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాస్ మరియు ట్రూ జాబ్స్ సొల్యూషన్స్ జజూూ శ్రీ తాళ్లపల్లి కిషోర్ MoUను అధికారికంగా పూర్తి చేశారు. ఉద్యోగార్థులను ధృవీకరించబడిన సంస్థలతో అనుసంధానం చేసే ఇంటెలిజెంట్ హైరింగ్ నెట్‌వర్క్‌గా ట్రూ జాబ్స్ సొల్యూషన్స్ పనిచేస్తోంది. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు, రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లు, కెరీర్ గైడెన్స్, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు అందుబాటులోకి రానున్నాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాస్ పరిశ్రమలతో భాగస్వామ్యాలు విద్యార్థుల ఉపాధి సామర్థ్యాన్ని పెంపొందించడంలో కీలకమని పేర్కొన్నారు. శ్రీ తాళ్లపల్లి కిషోర్ విద్యార్థులకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు సంస్థ తరపున సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి రజని లత, ప్రొఫెసర్ శ్రీనాథ్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డా. ఎ. అనిల్ కుమార్, డా. శ్రీకాంత్, ట్రూ జాబ్స్ సొల్యూషన్స్ మేనేజర్ శ్రీ రాజు పాల్గొన్నారు. ఈ MoU ద్వారా కళాశాల ప్లేస్‌మెంట్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి, విద్యార్థులకు మెరుగైన కెరీర్ మరియు ఉపాధి అవకాశాలను అందించేందుకు దోహదపడనుంది.

## వరకట్న వేధింపులు, కులం పేరుతో దూషణ..

- మహిళ ఫిర్యాదుతో కేసు నమోదు
- కప్పలబంధం మహిళపై వరకట్న వేధింపులు.. కులం పేరుతో దూషించారన్న ఆరోపణ



**కల్లూరు, సెప్టెంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో కప్పలబంధం గ్రామానికి చెందిన ఓ మహిళ తనను భర్తతో పాటు అత్త వరకట్నం కోసం వేధింపులకు గురిచేస్తున్నారని, కులం పేరుతో దూషిస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ డి హరిత తెలిపారు. ఎస్ఐ డి హరిత తెలిపిన వివరాల ప్రకారంకప్పలబంధం గ్రామానికి చెందిన ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన పుట్టేటి పూజికి, రెడ్డి సామాజిక వర్గానికి చెందిన పుట్టేటి వెంకట్ నారాయణరెడ్డితో కొన్ని సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. అయితే గత కొంతకాలంగా భర్త వెంకట్ నారాయణరెడ్డి, అత్త పుట్టేటి విజయరెడ్డి వరకట్నం విషయంలో తనను వేధింపులకు గురిచేస్తున్నారని బాధితురాలు ఆరోపించింది. అదేవిధంగా తనను కులం పేరుతో దూషిస్తూ మానసికంగా ఇబ్బందులకు గురిచేశారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నట్లు సమాచారం. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసు దర్యాప్తులో వెల్లడికానున్నాయి.


## ఎస్ఐఆర్ 2026పై సబ్ కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలన

**అనామలీ, నో మ్యాపింగ్ కేసులను క్షుణ్ణంగా పరిశీలించాలి: సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్**



**పెనుబల్లి, సెప్టెంబర్ 1 (పీసీడబ్ల్యూ న్యూస్) :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2026 ప్రక్రియలో భాగంగా అనామలీ, నో మ్యాపింగ్ కేసులకు సంబంధించి నిర్వహిస్తున్న విచారణలు, క్షేత్రస్థాయి పరిశీలనను సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ పరిశీలించారు. పెనుబల్లి మండలంలోని చింతగూడెం, టేకులపల్లి గ్రామాల్లో సంబంధిత అధికారులు, బూత్ లెవల్ అధికారులు చేపడుతున్న ఓటర్ల వివరాల ధృవీకరణ, మ్యాపింగ్ ప్రక్రియ, అనామలీ కేసుల పరిశీలన, నో మ్యాపింగ్ కేసులపై విచారణ తదితర అంశాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు సంబంధిత పోలింగ్ స్టేషన్‌కు సక్రమంగా మ్యాప్ అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనామలీ, నో మ్యాపింగ్ కేసులకు సంబంధించి అందుబాటులో ఉన్న పత్రాలు, వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘం, తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా విచారణలు నిర్వహించి నిర్ణయాలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ 2026 ప్రక్రియలో మిగిలి ఉన్న కేసులపై కూడా నిర్దేశిత గడువులోగా క్షేత్రస్థాయి పరిశీలన, విచారణలను పూర్తి చేయాలని సబ్ కలెక్టర్ సూచించారు. తుది ఓటరు జాబితాను మరింత ఖచ్చితత్వం, పారదర్శకతతో రూపొందించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కాకతీయ ప్రభుత్వ కళాశాలలో ‘క్యాంపస్ టు టెక్-ఎనేబుల్డ్ ఫైనాన్షియల్ కెరీర్స్ (C2FC)’ 120 గంటల శిక్షణ కార్యక్రమం ప్రారంభం..




**హనుమకొండ, సెప్టెంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కాకతీయ ప్రభుత్వ కళాశాల (స్వయంప్రతిపత్తి), హనుమకొండలోని TSKC , Placement Cell , ఆధ్వర్యంలో, TNS India Foundation, ముంబై సహకారంతో ‘Campus to Tech`Enabled Financial Careers (C2FC)’ కార్యక్రమంలో భాగంగా బి.కాం మరియు బి.బి.ఏ విద్యార్థులకు ఉద్దేశించిన 120 గంటల శిక్షణ కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాస్ గారు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు డిగ్రీ విద్యతో పాటు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలను పొందవచ్చని తెలిపారు. విద్యార్థులు ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ కెరీర్‌కు బలమైన పునాది వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డా. రజని లత గారు, ప్రొఫెసర్ రాజశేఖర్ గారు, ప్రొఫెసర్ శ్రీనాథ్ గారు పాల్గొన్నారు. TNS India Foundation ప్రతినిధులు శ్రీ ఇషాన్ సింగ్ మరియు శ్రీమతి థెరెస్సా విద్యార్థులకు జ2ఖీజ కార్యక్రమం యొక్క లక్ష్యాలు, శిక్షణ విధానం మరియు శిక్షణ ద్వారా అందుబాటులోకి వచ్చే కెరీర్ అవకాశాల గురించి వివరించారు. ప్లేస్‌మెంట్ అధికారి డా. ఎ. అనిల్ కుమార్ కార్యక్రమాన్ని సమన్వయం చేస్తూ, విద్యార్థులు శిక్షణలో క్రమం తప్పకుండా పాల్గొని, అందించే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థుల్లో పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలు, ఉద్యోగ సంసిద్ధత మరియు కెరీర్‌కు అవసరమైన సామర్థ్యాలను అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. డా. చిన్న, డా. ఎం.డి. యాకూబ్, శ్రీ ఎం. రవి కుమార్, డా. శ్రీకాంత్, శివనాగ, ఉమాదేవి, బి. శ్రీనివాస్, జి. శ్రీనివాస్, జి.కె. కుమార్, సాగర్, నవీన్, బాలు, వినయ్, మాధవ్, వందన, సునీత మరియు ఇతర అధ్యాపకులు, అలాగే బి.కాం మరియు బి.బి.ఏ విద్యార్థులు పాల్గొన్నారు. 120 గంటల ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా విద్యార్థులు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని, భవిష్యత్తులో మెరుగైన కెరీర్ మరియు ఉపాధి అవకాశాలను పొందేందుకు అవకాశం కలుగుతుందని కళాశాల యాజమాన్యం పేర్కొంది.




## కల్లూరులో కాంగ్రెస్ నాయకుల ర్యాలీ, రాస్తారోకో




**కల్లూరు, సెప్టెంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రాహుల్ గాంధీ పై పెట్టిన అక్రమ కేసును వెంటనే తొలగించాలని కోరుతూ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కల్లూరులో మంగళవారం నాయకులు జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించి, రాస్తారోకో చేశారు. బిఆర్ఎస్ పార్టీ అధినేత అసెంబ్లీకి రాకుండానే వేతనం తీసుకుంటున్నారని తక్షణమే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పూలమాలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పోట్రూ అర్జున్ రావు, మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ టౌన్ కమిటీ అధ్యక్షుడు ఎస్.కె ఉస్మాన్, నాయకులు అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, భాగం నీరజ దేవి, ప్రభాకర్ చౌదరి, మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు లక్కినేని కృష్ణ, నోటి కృష్ణారెడ్డి, ఆళ్లకుకుంట నరసింహారావు, జిల్లెల్ల కృష్ణారెడ్డి, ధారా రంగ, బైర్ల కాంతారావు, శీలం కృష్ణారెడ్డి, కౌన్సిలర్ ఉబ్బనరాంబాబు రాంబాబు, గుండ్ల పుల్లారావు, ముకర విజయరావు, ఖమ్మంపాటి వీరస్వామి, కిష్టంచెట్టి ఏడుకొండలు, మట్టా రామకృష్ణ, బొప్పన శ్రీనాథ్, మచ్చా వెంకటేశ్వరావు, కాటేపల్లి కిరణ్ కుమార్, మేకల రవి కుమార్, దామాల సురేష్, తోట సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## కేసీ గుప్త సేవా స్ఫూర్తితో ముందుకెళ్లాలి: కొండ్లె మల్లికార్జున్

**హైదరాబాద్ సెప్టెంబర్ 01(పిసిడబ్ల్యూ న్యూస్):** సమాజ శ్రేయస్సుకు ఆర్యవైశ్య సంఘం విశేష సేవలందిస్తోందని, స్వాతంత్ర్య సమరయోధుడు స్వర్గీయ కేసీ గుప్త చూపిన సేవా మార్గంలో పేదల సంక్షేమానికి నిరంతరం కృషి చేయాలని కాచిగూడ వైశ్య హాస్టల్ ట్రస్ట్ బోర్డు ప్రధాన కార్యదర్శి కొండ్లె మల్లికార్జున్ పిలుపునిచ్చారు. కేసీ గుప్త 107వ జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక జైన్ భవన్‌లో ఇసామియాబజార్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కల్వకుంట్ల శ్రీనివాస్ గుప్త అధ్యక్షతన ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మల్లికార్జున్.. కేసీ గుప్త చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, దుస్తులు పంపిణీ చేయడంతో పాటు నిరుపేదలకు నిత్యావసర సరుకులు, అవసరమైన పరికరాలు, ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు కొమిరిశెట్టి అనిల్ కుమార్, లక్ష్మణ్, వెంకట గోపాలకృష్ణ, వెంకటేష్, రామకృష్ణ, రఘువీర్, మహేష్, నిఖిలేశ్వర్, శ్రీధర్, రవికుమార్, గుండా విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమకారుల త్యాగాలకు తగిన గుర్తింపు

**- సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయంపై హర్షాతిరేకాలు**
**- ఖమ్మం మయూరి సెంటర్లో జేఏసీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం**
**- సోనియాగాంధీ జన్మదినానికి ముందే హామీల అమలుకు ఉద్యమకారుల విజ్ఞప్తి**

**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ రాష్ట్రం అనేది కేవలం భౌగోళిక విభజన ఫలితం కాదు.. లక్షలాది మంది ఉద్యమకారుల పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ప్రజల ఆకాంక్షల రాష్ట్రం. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ వ్యక్తిగత జీవితాలను పక్కనపెట్టి, కుటుంబాలను వదిలి, ఉద్యోగాలను, ఉపాధిని సైతం పణంగా పెట్టి ఉద్యమబాట పట్టిన వేలాది మంది ఉద్యమకారుల పోరాటమే ప్రత్యేక తెలంగాణ కలను సాకారం చేసింది.ఆ మహోన్నత తెలంగాణ ఉద్యమంలో అనేక మంది ఉద్యమకారులు వ్యక్తిగతంగా, మానసికంగా, శారీరకంగా, ఆర్థికంగా ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొన్నారు. లాఠీ దెబ్బలు, పోలీసు నిర్బంధాలు, కేసులు, ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ బాధ్యతలు.. ఇలా ఎన్నో అవరోధాలు ఎదురైనా వెనుదిరగకుండా "జై తెలంగాణ" నినాదమే ఊపిరిగా పోరాడారు. వారి త్యాగాల పునాదులపైనే నేడు తెలంగాణ రాష్ట్రం సగర్వంగా నిలిచి ఉందనే విషయాన్ని సమాజం, ప్రభుత్వాలు ఎప్పటికీ మరవకూడదనే భావన వ్యక్తమవుతోంది.ఈ నేపథ్యంలో 2023 ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా తెలంగాణ ఉద్యమకారుల సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నామని భరోసా ఇవ్వడాన్ని తెలంగాణ ఉద్యమ జేఏసీ హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతించింది. ముఖ్యమంత్రి స్పందనకు కృతజ్ఞతగా తెలంగాణ ఉద్యమ జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం పట్టణంలోని మయూరి సెంటర్‌లో గల తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. తెలంగాణ సాధన కోసం ప్రాణాలను అర్పించిన అమరవీరులను స్మరించుకుంటూ, ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేయాలని నాయకులు కోరారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల జేఏసీ నాయకులు కె.వి. కృష్ణారావు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించడం హర్షణీయమన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను కేవలం రాజకీయ వాగ్దానాలుగా కాకుండా, తెలంగాణ కోసం పోరాడిన యోధుల పట్ల ప్రభుత్వానికి ఉన్న నైతిక బాధ్యతగా భావించి అమలు చేయాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు న్యాయం జరగడం అంటే కేవలం కొందరి సమస్యల పరిష్కారం మాత్రమే కాదని, అది తెలంగాణ ఆత్మగౌరవానికి ఇచ్చే నిజమైన గౌరవమని అన్నారు. రాష్ట్రం కోసం తమ యవ్వనాన్ని, సమయాన్ని, సంపాదనను, ఆరోగ్యాన్ని సైతం త్యాగం చేసిన ఉద్యమకారుల జీవితాల్లో భరోసా నింపాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఉద్యమ నాయకులు కొరకొప్పు రామారావు, మట్టే గురుమూర్తి లు మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు చారిత్రక నిర్ణయం తీసుకున్న కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ జన్మదినమైన డిసెంబర్ 9కు ముందుగానే ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. తెలంగాణ ఇవ్వాలనే చారిత్రక నిర్ణయానికి ప్రతీకగా నిలిచిన సోనియాగాంధీ జన్మదినానికి ముందే ఉద్యమకారుల హామీలను అమలు చేయడం ద్వారా, తెలంగాణ ఉద్యమ చరిత్రకు మరింత అర్థవంతమైన సందేశం అందుతుందని వారు అభిప్రాయపడ్డారు. అదే సోనియగాంధీకి తెలంగాణ సమాజం ఇచ్చే అర్థవంతమైన కానుకగా మారుతుందని ఆకాంక్షించారు.తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారులకు న్యాయం అనే భావనతో ప్రభుత్వం ముందుకు సాగాలని వారు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకుని ఉద్యమకారుల దీర్ఘకాలిక సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ఉద్యమకారులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని, అదే సమయంలో




ప్రభుత్వం తీసుకునే సానుకూల నిర్ణయాలకు ఎల్లవేళలా తమ మద్దతు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు జిల్లా విజయకుమార్, బహుజన ఉద్యమనేత మట్టే గురుమూర్తి, తెలంగాణ ఉద్యమకారుల నాయకులు కొరకొప్పు రామారావు, కోయచిలక మాజీ సర్పంచ్ మేళ్లచెరువు రాంప్రసాద్, వైరా మార్కెట్ కమిటీ డైరెక్టర్ వేల్పుల మురళి, భాస్కర్, వీరేందర్, అవినాష్, మురళి, మధు, సుమతి, సుమలత పాల్గొన్నారు.

# సైదాబాద్ స్టీల్ బ్రిడ్జికి సంగం లక్ష్మీబాయి పేరు పెట్టాలి: రౌండ్ టేబుల్ సమావేశంలో డిమాండ్

**హైదరాబాద్, సెప్టెంబర్ 01(పిసిడబ్ల్యూ న్యూస్):** స్వాతంత్ర్య సమరయోధురాలు, తెలంగాణ తొలితరం ఉద్యమనేత శ్రీమతి సంగం లక్ష్మీబాయి సేవలను గుర్తించి, సైదాబాద్ స్టీల్ బ్రిడ్జికి ఆమె పేరు పెట్టాలని పలువురు వక్తలు, సామాజిక సంఘాల నేతలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 'మన ఆలోచన సాధన సమితి' వ్యవస్థాపక అధ్యక్షుడు కటకం నర్సింగ్ రావు, 'తెలంగాణ స్వాభిమాన్ పరిషత్' వ్యవస్థాపకుడు వినయ్ కుమార్ యాదవ్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. నిజాం నిరంకుశత్వాన్ని, బ్రిటిష్ పాలనను ఎదిరించి జైలు జీవితం గడిపిన ధీర వనిత సంగం లక్ష్మీబాయి అని కొనియాడారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని, ఆచార్య వినోబా భావేతో కలిసి భూదాన్ ఉద్యమంలో నడిచిన ఆమె.. అణగారిన, వితంతు మహిళల అభ్యున్నతి కోసం 'ఇందిరా సేవా సదన్', విద్యార్థుల కోసం విద్యాపీఠాన్ని స్థాపించిన మహనీయురాలని గుర్తుచేశారు. హైదరాబాద్ రాష్ట్రంలో ఎమ్మెల్యేగా, ఉప విద్యాశాఖ మంత్రిగా,



అనంతరం మూడు పర్యాయాలు లోక్‌సభ సభ్యురాలిగా సేవలందించిన 'తెలంగాణ సావిత్రిబాయి పూలే' సంగం లక్ష్మీబాయి చరిత్రను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.సైదాబాద్ స్టీల్ బ్రిడ్జికి లక్ష్మీబాయి పేరు పెట్టడంతో పాటు రాష్ట్ర సచివాలయం లేదా అసెంబ్లీ ప్రాంగణంలో ఆమె విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో బీసీ, బహుజన, సామాజిక సంఘాలను కలుపుకొని ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం, 'మాస్' అధికార ప్రతినిధి మంగిళిపల్లి శంకర్ గంగపుత్ర, ఉపాధ్యక్షురాలు దుర్గారాణి రజక, బీసీ ఉద్యమకారుడు ఒట్టె జానయ్య యాదవ్, బొంగు ప్రసాద్ గౌడ్, చామకూర రాజు, పృధ్వీరాజ్ యాదవ్, నీరజాగౌడ్, శ్రీనివాస్ యాదవ్, గోపీ రజక, కైరంకొండ నర్సింగ్ రావు, తాడెం రమేష్ కుమార్, తొలివెలుగు రఘు, కాలోజీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పగిలిన వాటర్ వాల్వ్ మూతలకు వెంటనే పరిష్కారం

**● ప్రజా సమస్యలపై వెంటనే స్పందన ● కౌన్సిలర్ రేష్మ ఇంతియాజ్ చొరవ**



**కల్లూరు, సెప్టెంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్) :**
కల్లూరు మున్సిపాలిటీ 14వ వార్డు కౌన్సిలర్ సయ్యద్ రేష్మ ఇంతియాజ్ ప్రజా సమస్యల పరిష్కారానికి చూపుతున్న చొరవ అభినందనీయమని వార్డు ప్రజలు కొనియాడారు. వార్డు పరిధిలోని సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయించడంలో ఆమె ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని స్థానికులు పేర్కొన్నారు. మంగళవారం 14వ వార్డు పరిధిలోని డాక్టర్ సోమలింగారెడ్డి రోడ్డు, డాక్టర్ రాధాకృష్ణమూర్తి రోడ్డులో ఉన్న వాటర్ వాల్వ్‌లపై ఏర్పాటు చేసిన బండలు (మూతలు) పగిలిపోయిన విషయాన్ని కౌన్సిలర్ సయ్యద్ రేష్మ ఇంతియాజ్ గుర్తించారు. పగిలిన మూతల కారణంగా ప్రజలు, వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉండటంతో వెంటనే ఈ సమస్యను మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. కౌన్సిలర్ విజ్ఞప్తిపై మున్సిపల్ కమిషనర్ గుర్రం సాయి కృష్ణారెడ్డి స్పందించి సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. దీంతో మంగళవారం పగిలిపోయిన వాటర్ వాల్వ్ మూతల స్థానంలో కొత్త మూతలను ఏర్పాటు చేశారు. సమస్యను సత్వరమే పరిష్కరించడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ సయ్యద్ రేష్మ ఇంతియాజ్ మాట్లాడుతూ, వార్డు ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి సమస్యను అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. సమస్యపై వెంటనే స్పందించి పరిష్కారానికి సహకరించిన మున్సిపల్ కమిషనర్‌కు, మున్సిపల్ సిబ్బందికి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కౌన్సిలర్ చూపుతున్న చొరవను వార్డు ప్రజలు అభినందించారు.

# పరిశుభ్రతతోనే పసిడి భవిష్యత్తు



**- సత్తుపల్లి డిగ్రీ కళాశాలలో 'స్వచ్ఛత పఖ్వాడా'**
**- అట్టహాసంగా పరిశుభ్రత ప్రచారం, విద్యార్థులకు పోటీలు, ర్యాలీ, శ్రమదానం**

**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పరిశుభ్రత అనేది కేవలం ఒక బాధ్యత మాత్రమే కాదు, సమాజ సౌభాగ్యానికి పునాది అని చాటిచెబుతూ ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలోని జలగం వెంగళరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'మేరా యువ భారత్' ఆధ్వర్యంలో మంగళవారం "స్వచ్ఛత పఖ్వాడా" కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్వైవి వాలంటీర్ ఎం.ఏ. సుమయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... పరిశుభ్రమైన పరిసరాలే ఆరోగ్యకరమైన సమాజానికి మూలస్తంభాలని పేర్కొన్నారు. "భారత ప్రభుత్వం స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా ప్రారంభించిన 'స్వచ్ఛత పఖ్వాడా' ఒక మహత్తర జాతీయ ప్రచారం. హిందీలో 'పఖ్వాడా' అంటే 15 రోజుల వ్యవధి (పక్షం రోజులు) అని అర్థం. ప్రతీ ఒక్కరిలో సామూహిక భాగస్వామ్యాన్ని పెంచడం, వ్యర్థాల సరైన నిర్వహణ



ద్వారా మన ఊరు-మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే దీని ముఖ్య ఉద్దేశం" అని వివరించారు.విద్యార్థుల్లో పరిశుభ్రత పట్ల చైతన్యం నింపేందుకు నిర్వహించిన వ్యాస రచన పోటీలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం ఏర్పాటుచేసిన బహుమతుల ప్రధానోత్సవంలో కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ పి. పద్మ, హిందీ ప్రొఫెసర్, జాగృతి యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సయ్యద్ షారుఖ్ ఇమ్రాన్‌లు ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులంతా కలసికట్టుగా శ్రమదానం చేపట్టారు. కళాశాల ప్రాంగణంలోని వాటర్ ట్యాంక్ పరిసరాలను శుభ్రం చేసి, పరిశుభ్రతను నిత్యజీవితంలో భాగం చేసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పట్టణ వీధుల్లో నిర్వహించిన చైతన్య ర్యాలీ ప్రజల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపింది. విద్యార్థులు, అధ్యాపకులు, యువజన సంఘాల ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం ఎన్ఆర్ఐ తోట సత్యం..

**రామడుగు సెప్టెంబర్ 01(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా రామడుగు మండలం రామడుగు గ్రామానికి చెందిన బొజ్జ గంగమ్మ భర్త బొజ్జ సుమన్ ఇటీవల మృతి చెందడం జరిగింది. భర్తను కోల్పోయిన గంగమ్మ కి ఇద్దరు పిల్లలు ఉండటంతో, కుటుంబాన్ని పోషించుకోవడం ఎంతో కష్టంగా మారింది. ఈ విషయం మా దృష్టికి రాగానే తోట సత్యం దృష్టికి తీసుకెళ్లి, ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరడం జరిగింది. వెంటనే స్పందించిన తోట సత్యం గంగమ్మ కుటుంబానికి ప్రతి నెల ₹2,000 విలువైన కిరాణా సామగ్రిని అందజేయడానికి ముందుకు వచ్చారు. ఈ సహాయాన్ని నాగి శేఖర్ సముద్రాల శ్రీనివాస్ ద్వారా అందజేయడం జరిగింది.ఈ ఆపన్నహస్తానికి గంగమ్మ కుటుంబ సభ్యులు తోట సత్యం కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమం

● ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ





**పరకాల, సెప్టెంబర్ 01(పిసిడబ్ల్యూ న్యూస్):**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక కౌన్సిలర్ అల్లే దశరథం ఆధ్వర్యంలో మంగళవారం పరకాల ప్రభుత్వ ఆసుపత్రిలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఒంటేరు శ్రావణ్‌కుమార్‌తో పాటు మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అల్లే దశరథం మాట్లాడుతూ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి నాయకత్వంలో పరకాల నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ప్రజా సేవే పరమావధిగా భావించి, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో అధ్యాపకుల నిరసన..




**రామడుగు, సెప్టెంబర్ 01(పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలంలోని తిరుమలపుర్ ప్రాథమిక పాఠశాలలో త పస్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఆరు నెలల్లోపు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అమలులో ఉన్న కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగిస్తామని కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల భవిష్యత్ ఆర్థిక భద్రతకు పాత పెన్షన్ విధానం ఎంతో కీలకమైనదని తపస్ పేర్కొంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని, ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల న్యాయమైన డిమాండ్‌ను సానుకూలంగా పరిశీలించి కొత్త పెన్షన్ విధానాన్ని (NPS/కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం) వెంటనే రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ప్రభుత్వం ఇకనైనా స్పందించి ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆకాంక్షలకు అనుగుణంగా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తపస్ కోరింది. ప్రభుత్వం ఈ విషయంలో వెంటనే నిర్ణయం తీసుకోకుండా కాలయాపన చేస్తే, భవిష్యత్తులో మరింత విస్తృతమైన ఉద్యమ కార్యాచరణను ప్రకటించి, ఉద్యోగ, ఉపాధ్యాయుల హక్కుల కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాన్ని కొనసాగిస్తామని తపస్ ప్రభుత్వాన్ని హెచ్చరించింది.పాత పెన్షన్ విధానం అమలు చేయాలి ఉద్యోగ, ఉపాధ్యాయుల భవిష్యత్‌కు భద్రత కల్పించాలి అని తపస్ స్పష్టం చేసింది.

# పెన్నాలో అక్రమ ఇసుక తవ్వకాలు చేస్తే చర్యలు

**- యంత్రాలతో తవ్వకాలకు అనుమతులు లేవు: తహసీల్దార్ విజయ్‌కుమార్**

**సిద్ధవటం సెప్టెంబర్ 01(పిసిడబ్ల్యూ న్యూస్):**–పెన్నా నది నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా యంత్రాల ద్వారా ఇసుక తవ్వకాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని సిద్ధవటం మండల తహసీల్దార్ విజయ్‌కుమార్ హెచ్చరించారు. మంగళవారం సిద్ధవటంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని సిద్ధవటం, మూలపల్లి, రాజంపేట, వంతాటిపల్లి, మాచుపల్లి, గాండ్లపాలెం, డేగనవాండ్లపల్లె గ్రామాల పరిధిలో ఇసుక తవ్వకాలకు ఎలాంటి అనుమతులు లేవని స్పష్టం చేశారు. ఉచిత ఇసుక విధానం ముసుగులో కొందరు అక్రమంగా యంత్రాలతో ఇసుక తవ్వకాలు చేపడుతున్నట్లు స్థానికుల నుంచి ఫిర్యాదులు అందాయని తెలిపారు. అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు అవసరమైన చోట్ల రహదారులను పూడ్చివేసి, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తామని తహసీల్దార్ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# అభివృద్ధికి కొత్త చిరునామాగా తపాలాశాఖ


**- తపాలా కార్యాలయాల సూపరింటెండెంట్ వి. వీరభద్రస్వామి**

**- ప్రతి ఇంటికీ చేరుతున్న తపాలా సేవలు**

**- నేలకొండపల్లిలో నూతన ఉప తపాలా కార్యాలయం ప్రారంభం**

**- పొదుపు నుంచి బీమా వరకు ప్రజలకు విస్తృత సేవలు**







**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్)** :ఒకప్పుడు ఉత్తరాల ద్వారా మనసులను కలిపిన తపాలాశాఖ.. నేడు కాలానుగుణంగా రూపాంతరం చెంది ప్రజల ఆర్థిక అవసరాలకు భరోసానిస్తూ, పొదుపు నుంచి బీమా వరకు.. బ్యాంకింగ్ నుంచి సంక్షేమ సేవల వరకు అనేక ప్రజోపయోగ కార్యక్రమాలను అందిస్తూ సామాన్యుడి జీవితంలో భాగస్వామిగా నిలుస్తోంది. గ్రామీణ ప్రజలకు మరింత చేరువగా, సులభంగా తపాలా సేవలు అందించాలనే లక్ష్యంతో ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో నూతన ఉప తపాలా కార్యాలయాన్ని మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీడీపీ డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ కార్యక్రమాన్ని కూడా నిర్వహించి, ప్రజలకు తపాలాశాఖ అందిస్తున్న విభిన్న సేవలు, పొదుపు పథకాలు, బీమా సౌకర్యాలు, ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ సేవలపై విస్తృత అవగాహన కల్పించారు. నేలకొండపల్లి సబ్ పోస్ట్‌మాస్టర్ జి. కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా తపాలా కార్యాలయాల సూపరింటెండెంట్ వి. వీరభద్ర స్వామి ముఖ్య అతిథిగా హాజరై నూతన ఉప తపాలా కార్యాలయాన్ని ప్రారంభించారు. ఖమ్మం సౌత్ సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ పోస్ట్స్ పి. శ్రీనివాస్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి సర్పంచ్ శీలం వెంకట లక్ష్మి, ఏఎంసీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు, ఐపిపిబి మేనేజర్ రాజేష్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మాట్లాడిన వారు తపాలాశాఖ ప్రజల జీవితాలతో మమేకమై అందిస్తున్న సేవలను వివరించారు. "తపాలా కార్యాలయం కేవలం ఉత్తరాలు చేరవేసే కేంద్రం మాత్రమే కాదు.. ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇచ్చే సేవా కేంద్రం" అనే భావనతో ప్రస్తుతం తపాలాశాఖ అనేక ఆధునిక సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తోందని పేర్కొన్నారు. చిన్న మొత్తాలతో పొదుపు చేసుకునే అవకాశం నుంచి జీవిత భద్రతకు ఉపయోగపడే బీమా పథకాల వరకు, గ్రామీణ ప్రజలకు బ్యాంకింగ్ సేవలను చేరువ చేయడం నుంచి ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ద్వారా ఆర్థిక లావాదేవీలను సులభతరం చేయడం వరకు తపాలాశాఖ సేవలు విస్తరించాయని వివరించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వృద్ధులు, మహిళలు, రైతులు, చిరు వ్యాపారులు, సామాన్య కుటుంబాలకు తపాలాశాఖ సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. డీసీడీపీ డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్‌లో భాగంగా ప్రజలకు తపాలాశాఖ అందిస్తున్న వివిధ ప్రజా ప్రయోజనకరమైన సేవలు, పొదుపు పథకాలు, బీమా సౌకర్యాలు, ఐపిపిబి సేవలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలు కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా ప్రతి గ్రామానికి, ప్రతి కుటుంబానికి చేరాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు తపాలా సేవలను మరింత చేరువ చేయడం, అందుబాటులో ఉన్న పథకాలపై పూర్తి స్థాయి అవగాహన కల్పించడం, ఆర్థిక భద్రతపై ప్రజల్లో చైతన్యం పెంపొందించడం డీసీడీపీ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ప్రజలు తపాలాశాఖ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకుని తమ కుటుంబాల ఆర్థిక భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని సూచించారు. నూతన ఉప తపాలా కార్యాలయం ప్రారంభంతో నేలకొండపల్లి, పరిసర ప్రాంతాల ప్రజలకు మరింత మెరుగైన, సులభమైన, విస్తృతమైన తపాలా సేవలు అందుబాటులోకి రానున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రజలు చిన్న అవసరాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన ఇబ్బందులు తగ్గి, తమకు అవసరమైన అనేక సేవలను స్థానికంగానే పొందే అవకాశం ఏర్పడనుంది. కాలం మారినా.. సాంకేతికత ఎంత వేగంగా దూసుకెళ్లినా.. ప్రజలతో అనుబంధాన్ని కొనసాగిస్తూ, నమ్మకానికి ప్రతీకగా నిలిచిన భారత తపాలాశాఖ ఇప్పుడు ఆధునిక సేవలతో మరింత బలోపేతమవుతోంది. ప్రతి ఇంటికి సేవ.. ప్రతి కుటుంబానికి భరోసా.. ప్రతి గ్రామానికి ఆర్థిక చేయూత అనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న తపాలాశాఖ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెయిల్ ఓవర్‌సీర్స్ ఎం. లక్ష్మణ్, పి. నాగేశ్వరరావు, ఎస్ఓ పరిధిలోని బీపీఎంలు, ఏబీపీఎంలు, కార్యాలయ సిబ్బంది పోస్టల్ అసిస్టెంట్ కనకాచారి, పోస్టుమాన్ ఉపేందర్ రెడ్డి, అలాగే బీపీఎంలుగా గోవిందరావు, ఉపేందర్, మోహన్‌రావు, కృష్ణవేణి, జానకమ్మ, సందీప్, అజయ్, రామకృష్ణ, సత్యనారాయణ సింగ్, సత్యనారాయణ, సుచిత, చరిత, నవ్య, శ్రీ జయవర్ధన్, ఏబీపీఎంలుగా ఓంకారమ్మ, అనూష, రాకేష్, ప్రణయ్, తిరుమలేశ్, దీపక్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ సేవల్లో.. సమాచార శాఖ పాత్ర అత్యంత కీలకం

**- సమాచార శాఖ జోన్-4 ఆర్జేడీ ఎం. వెంకటేశ్వర ప్రసాద్**





**కడప సెప్టెంబర్ 01(పిసిడబ్ల్యూ న్యూస్):** అక్షరాస్యత పెంపు, పేదరిక నిర్మూలన, వ్యవసాయాభివృద్ధి, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలను ప్రజల ముందుకు తీసుకెళ్లడంలో సమాచార శాఖ పాత్ర అత్యంత కీలకమని జోన్–4 ఆర్జేడీ ఎం. వెంకటేశ్వర ప్రసాద్ అన్నారు. మంగళవారం కడపలోని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయాన్ని.. జోన్–4 ఆర్జేడీ ఎం. వెంకటేశ్వర ప్రసాద్ తనిఖీ చేశారు. కార్యాలయంలోని పరిపాలనా అంశాలను పరిశీలించి, శాఖాపరంగా నిర్వహిస్తున్న కార్యకలాపాలు, సిబ్బంది విధులపై వివరాలను తెలుసుకున్నారు. అనంతరం కార్యాలయ అధికారులు, సిబ్బందితో సమావేశమై వారి విధులు, బాధ్యతలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆర్జేడీ మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంలో సమాచార శాఖ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ముఖ్యంగా అక్షరాస్యత పెంపు, పేదరిక నిర్మూలన, వ్యవసాయాభివృద్ధి, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన వంటి రంగాల్లో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, వాటి ప్రయోజనాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రస్తుత కాలంలో సామాజిక మాధ్యమాలు సమాచార వ్యాప్తికి కీలక వేదికలుగా మారాయని, ఫేస్‌బుక్, యూట్యూబ్, ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్ వంటి వేదికలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, వాటిలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేలా సమాచారాన్ని అందించాలన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పాత్రికేయుల మధ్య సమన్వయం మరింత బలోపేతం కావాలని కోరారు. జోన్–4 పరిధిలో సమాచార శాఖను మరింత పటిష్టం చేయడంతో పాటు పాత్రికేయులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. సిబ్బంది తమ విధులను బాధ్యతతో నిర్వర్తిస్తూ శాఖ ప్రతిష్ఠను పెంపొందించేలా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఏడి రమేష్, డీఇఐఇ శ్రీనివాసరావు, పిఆర్వో రవికుమార్, ఏవీఎస్ నాగయ్య, సీనియర్ అసిస్టెంట్ మహబూబ్ బాషా తదితరులు ఆర్జేడీ ఎం. వెంకటేశ్వర ప్రసాద్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి, దుశ్శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఇన్ఫర్మేషన్ టెక్నీషియన్లు సదాశివయ్య, ఫోటోగ్రాఫర్ సొహైల్, టైపిస్టులు శ్రీవాణి, వర్ధిని, రికార్డ్ అసిస్టెంట్ లక్ష్మీపతి, అజ్మతుల్లా, టీఏ హరిబాబు, వీరారెడ్డి, విజయ కుమారి, షాహీనా బేగం, ముంతాజ్ బేగం, సునీత, సుభాషిణి, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.